నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 8, ఆగష్టు 2023 16 పేజీలు







## హరితహారం లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగ పూర్తి చేయాలి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కోటి మొక్కలు నాటే లక్ష్యం
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి




9లో...

## విషజ్వరాలతో విలవిల



- డెంగ్యూ, మలేరియా జ్వరాలతో ఆసుపత్రిపాలు
- దోమలతో వణికిపోతున్న ప్రజలు
- మున్సిపాలిటీలో ఇంతవరకు ఫాగింగ్ జాడేలేదు
- పంచాయతీ సిబ్బంది సమ్మెతో గ్రామాలు విలవిల

**నల్లగొండ ప్రభాతవార్త :** వర్షాకాల సీజన్ ప్రారంభమవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జిల్లా ప్రజలు దోమకాటుకు గురవుతున్నారు. ఈ దోమకాటుతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాదులతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మున్సిపాలిటీలో చెత్తచెదారం, బురద గుంటల్లో నెల్వఉన్న నీరు, సైడ్‌డ్రైనేజీ నిండి నీరు పైకి రావడంతో మట్టి విపరీతంగా పెరుకుపోయింది. తద్వారా పందులు స్వైరవిహారం చేయడంతో దోమలు బెడత మరీ ఎక్కువైంది. దీంతో రాత్రయితే చాలు దోమకాటుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఇంతవరకు ఎలాంటి దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలే లేవు.



2లో...

## పాప మృతిపై అధికారుల విచారణ

- తమ పాప మృతికి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పాప తల్లిదండ్రుల ఆరోపణ
- విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపిన అధికారులు



8లో...

నాడు ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్..

### నేడు సమాచార హక్కు పరిరక్షణ సమితి నేషనల్ చైర్మన్

- విద్యార్థుల కోరిక మేరకు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర
- సమాజానికి కృషి చేస్తున్నందుకు ప్రభుత్వం మూడు అవార్డులు ప్రదానం



15లో...

## బాలెంపల్లిలో ఉద్రిక్తత

- ఆస్థి కోసం అన్నను చంపిన తమ్ముడు
- గ్రామంలో పోలీసుల పహారా



**మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త**

అడవిదేవులపల్లి మండలం కృష్ణపట్టె ప్రాంతంలోని బాలెంపల్లిలో సోమవారం సాయంత్రం ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆస్థి చేజారిపోతుందన్న నేపంతో వరుసకు సోదరుడు జడ కోటేశ్వరరావు(34)ను తమ్ముడు కాశయ్య గొడ్డలితో హతమార్చిన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కిరాణాషాపు నడిపుతూ జీవనం సాగిస్తున్న కోటేశ్వర్‌రావు తన పెదనాన్న జడ కాటమయ్య భార్య చనిపోవడంతో

2లో...




## కొనసాగుతున్న మద్యం టెండర్ల ధరఖాస్తుల స్వీకరణ

- జిల్లాలో 99 మద్యం దుకాణాలు
- ధరఖాస్తులకు ఈ నెల 18 తుది గడువు
- జిల్లా కేంద్రంలో 21న డ్రా

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఒక వైపు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం, అమలు చేయడంలో స్పీడ్ పెంచిన ప్రభుత్వం మరో వైపు ఆదాయం పెంచుకోవడంలో భాగంగా ముందు చూపుతో ముందస్తు మద్యం టెండర్లకు నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ధరఖాస్తుల కోలాహలం ప్రారంభమైంది. వాస్తవంగా మద్యం దుకాణాల గడువు నవంబర్‌లో ముగియనుంది. డిసెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో 2023-25 సంవత్సరాలకు జిల్లాలోని 99 మద్యం దుకాణాలకు ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 3న కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పోరేషన్ అధికారుల సమక్షంలో

2లో...

# కొనసాగుతున్న మద్యం టెండర్ల ధరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్ల ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్దతిలో నిర్ణయించారు. 99 మద్యం దుకాణాలకు గాను గౌడ సామాజిక వర్గానికి 27, ఎస్సీ సామాజిక వర్గానికి 10, ఎస్టీకి 3, జనరల్ కేటగిరి వారికి 59 మద్యం దుకాణాలను కేటాయించారు. ఈ మేరకు ఈ నెల 4 నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 18న ధరఖాస్తుల స్వీకరణకు తుది గడువు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఎక్సైజ్ స్టేషన్ పరిధి వారీగా మద్యం దుకాణాలను కేటాయించారు. సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 30, తుంగతుర్తి పరిధిలో 17, కోదాడ పరిధిలో 24, హుజూర్‌నగర్ పరిధిలో 28 మద్యం దుకాణాలు కేటాయించారు. 40 దుకాణాలు రిజర్వేషన్ల ప్రాతిపదికన ఎంపిక చేయగా మిగిలిన 59 దుకాణాలు జనరల్‌కు కేటాయించారు. ఈ నెల 18 సాయంత్రం 6 గంటల వరకు ధరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు. జిల్లా కేంద్ర ంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం టెండర్ ధరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. ఈ నెల 21న సూర్యాపేటలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో మద్యం టెండర్లను డ్రా ద్వారా నిర్ణయిస్తారు. టెండర్ దక్కించుకున్న వారు ఈ నెల 21, 22 తేదీల్లో మొదటి విడత పైకం చెల్లించాలి. డిసెంబర్ 1న నూతన మద్యం షాపులు ప్రారంభించనున్నారు. ధరఖాస్తు రుసుము రూ. 2 లక్షలు(తిరిగి చెల్లించబడని) డిడి లేదా చలానా రూపంలో అందజేయాలి. ఇటీవల దిగిన మూడు పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు జిరాక్స్‌లను ధరఖాస్తు ఫారాలకు జత చేయాలి. గౌడ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గానికి కేటాయించిన మద్యం దుకాణాలకు ధరఖాస్తు చేయాలనుకున్న ఔత్సాహికులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం సమర్పించాలి. లేని పక్షంలో 31 ఆగస్టు, 2023 లోపు కుల ధృవీకరణ పత్రం అందజేస్తామని అండర్ టేకింగ్ పత్రం సమర్పించి ధరఖాస్తు చేసుకోవచ్చు. డిసెంబర్ 1, 2023 నాటికి 21 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ధరఖాస్తులను పోస్టు, కొరియర్ సర్వీస్, ఈ మెయిల్, ఆన్‌లైన్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా పంపించే ధరఖాస్తులు స్వీకరించబడవు. ఒక్కొక్క అభ్యర్ధి మద్యం దుకాణాలకై ఎన్ని ధరఖాస్తులైనా అందజేయవచ్చు. ప్రతి ధరఖాస్తుకు మాత్రం రూ. 2 లక్షలు డిడి తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ఏ మద్యం దుకాణానికైనా ధరఖాస్తు చేసుకోవచ్చు. లాటరీలో ధరఖాస్తుదారులకు ఒకటి కంటే ఎక్కువ మద్యం దుకాణాలు ఎంపికైతే సదరు అభ్యర్ధికి అన్ని లైసెన్సులు జారీ చేయబడును. ఎంపికైన అభ్యర్ధి అదే రోజు లేదా మరుసటి రోజు మద్యం దుకాణ వార్షిక లైసెన్సు రుసుములోని 6వ వంతు రుసుము తప్పనిసరిగా చెల్లించాలి. మిగిలిన వార్షిక లైసెన్సు రుసుము నిర్దేశించిన ఐదు వాయిదాలలో చెల్లించవచ్చు. ధరఖాస్తులు సమర్పించే విషయంలో అభ్యర్థులు సందేహాల నివృత్తికై హెల్ప్ డెస్క్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, సూర్యాపేటలో సంప్రదించవచ్చు. ఏది ఏమైనప్పటికీ జిల్లాలో మద్యం దుకాణాల టెండర్లకై ధరఖాస్తుల హడావిడి ఊపందుకుంది. గడువు సమీపిస్తుండడంతో మద్యం దుకాణాలను దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్నందున మద్యానికి గిరాకీ పెరగనున్న నేపథ్యంలో దుకాణాలను దక్కించుకునే పనిలో ధరఖాస్తుదారులు నిమగ్నమయ్యారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



డిండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన ఎదురు రామస్వామి అనే వ్యక్తి మృతిచెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈకార్యక్రమంలో వున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్,పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,పొట్లబత్తిని వెంకటేష్,నూనె జనార్దన్, కొత్త మధు,కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, ఋషిపాక గోవర్ధన్,మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలతో యువతకు వెన్నుపోటు

...యువజన కాంగ్రెస్ నాయకులు




దేవరకొండ,7ఆగష్టు,ప్రభాతవార్త : గత ఎన్నికలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత వాగ్దానాలతో యువతను తుంగలో తొక్కి తెలంగాణ రాష్ట్ర యువతకు వెన్నుపోటు పొడిచారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ మండిపడ్డారు. సోమవారం మైనంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యువతను మోసం చేయడానికి మోడీ కుట్ర పన్నుతున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా మోడీ తెలుగు గడ్డపై అడుగు పెడితే సహించబోమని హెచ్చరించారు. స్వరాష్ట్ర సాధించుకున్నాక రెండు సార్లు గెలిచిన బిఆర్ఎస్ సర్కార్ నిరుద్యోగుల ఆశలు, ఉద్యమ ఆశయాలపై మట్టి కొట్టిందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రకటనలు ,హామీలు గుప్పించి యువతను మాయ చేయడం తప్ప గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి ,ఉప సర్పంచ్ వెంకట్, నాయకులు కోర్ర శ్రీకాంత్ నాయక్, నరేష్ నాయక్,బాలాజీ, మల్లేష్, అంజయ్య, సత్తయ్య, రామస్వామి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం

...ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ,7ఆగష్టు,ప్రభాతవార్త : సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 13మందికి రూ.2.60లక్షల సిఎం సహాయనిధి నుంచి మంజూరు అయిన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాందవుడు అని అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొండేటి మల్లారెడ్డి,కుంభం శ్రీశైలం గౌడ్,బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్,రమావత్ కొండ్, పాలగోని రవీందర్‌రావు, వస్కుల కృష్ణయ్య, వెంకటేష్, శివ,మధు, పాల్గొన్నారు.

# విషజ్వరాలతో విలవిల

మొదటి పేజీ తరువాయి

అసలు మున్సిపాలిటి యంత్రాంగం ఏం చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొన్నిరోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండడంతో గ్రామాల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో దోమలు అధికంగా పెరిగి అవకాశం ఉందని వాటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాత్రుల్లు సరిగా నిద్ర పోకుండా జాగారం చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, వాంతులు, విరోచనాలు వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఇంతా జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేని దోరణిలో వ్యవహరిస్తుందని గ్రామస్థులు తీవ్రంగా ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. గ్రామాలల్లో ఇండ్లచుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉండకపోవడం వలన దోమల బెడద ఎక్కువ అవుతుందని అంటున్నారు. త్రాగేనీరు వేడిచేసి చల్లార్చి త్రాగితే ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. వైద్యులు గ్రామాలల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల బారిన నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలల్లో దోమలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు దగ్గు, జ్వరం, జలుబు, అలసత్వం తదితర సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యున్ను సంప్రదించాలని వారు కోరారు. సైడ్‌డ్రైనేజీలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దోమల నుండి రక్షించుకోవాలంటే దోమతెర గాని, ఉనకతో పొగ ఏర్పాటు చేసుకోవాలని, జెట్‌కాయిన్స్ తదితర వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా మున్సిపాలిటి కేంద్రంలో, గ్రామాలలో పేరుకపోయిన చెత్తను తొలగించి దోమల నిర్మాలణకై ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భర్త ప్రోత్సాహం... నెరవేరిన లక్ష్యం



చిట్యాల, ఆగస్టు 7 ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంకు చెందిన సాగర్ల అనిత సివిల్ ఎస్ఐగా ఎంపికైంది. 2009లో వివాహమైన ఆమెకు తన భర్త చిరబోయిన వెంకన్న విద్యలో ప్రోత్సహించడంతో 2013లో ఎంబిఎ పూర్తి చేసింది. నోటిఫికేషన్లు రావడంతో పోటీ పరీక్షలకు సిద్ధమై తొలి ప్రయత్నం లో 2018లో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ప్రస్తుతం ఆమె హైద్రాబాద్‌లోని ఎల్‌బినగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తుంది. ఎస్ఐ కావడమే తన లక్ష్యం కావడంతో ఇటీవల నిర్వహించిన ఎస్ఐ పరీక్షలకు హాజరైంది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం ప్రకటించిన ఫలితాలలో సివిల్ ఎస్ఐగా ఎంపికైంది. ఎంచుకున్న లక్ష్యసాధనకు కృషి ఉంటే సరిపోతుందని నిరూపించింది. భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించానని తెలిపింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నా సివిల్ ఎస్ఐ కొలువు సాధించడం పట్ల ఆమెను పలువురు అభినందించారు.

## బాలెంపల్లిలో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

పాటు కుమారుడు పట్టించుకోకపోవడంతో కొన్నేళ్లుగా అతడి ఆలనా పాలన చూసుకుంటున్నాడు. ఈ క్రమంలో జడ కాటమయ్య తన పేరిట ఉన్న భూమిని కోటేశ్వరరావుకి తక్కువ ధరకు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించాడు. దీంతో తనకు రావాల్సిన ఆస్తి బాబాయ్ కొడుకు పాలు అవుతుందని కక్ష పెంచుకున్న కాటమయ్య కుమారుడు కాశయ్య కొద్ది రోజుల క్రితమే కోటేశ్వర్‌రావుతో గొడవపడి చేయి విరిగొట్టాడు. ఈ క్రమంలో జైలు పాలు అయ్యాడు. జైలు నుండి బయటకు వచ్చిన అతను సోమవారం సాయంత్రం పెదనాన్న కాటమయ్యకు స్నానం చేయిస్తున్న కోటేశ్వర్‌రావును వెనుక నుండి వచ్చి గొడ్డలితో నరికి వేయడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు.



మృతుడు కోటేశ్వర్‌రావు (ఫైల్ ఫోటో..)

అనంతరం నిందితుడు పారిపోయాడని, ఈ సంఘటనలో నిందితుడికి జడ నర్సింహ్మారావు, జడ శ్రీనివాసులు సహకరించినట్లు మృతుని సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ ముత్తినేని సత్యనారాయణలు సంఘటనస్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెలున్నారు.

మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

# నిరుపేదింటి బిడ్డ.. ఎస్ఐ ఉద్యోగం కొట్టాడిలా...

## వ్యవసాయ కూలి ఇంట్లో మెరిసిన ముత్యం.

## ఇటుకులపహాడ్‌లో మధుకు ఘనసన్మానం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ





ఓ పేదింటి నిరుపేద వ్యవసాయ కూలి బిడ్డ 'ఎస్ఐ' ఉద్యోగం కొట్టాడిలా.. తాను పోలీస్ ఉద్యోగాన్ని సాధించడం కోసం అహర్నిశలు కష్టపడి కన్నవారి కలలను సాకారం చేసాడు జిల్లాలోని శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్‌కు చెందిన తాటిపాముల మధు. ఆదివారం వెలువడిన ఎస్ఐ ఉద్యోగాల్లో జిల్లాలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తమ చక్కటి ప్రతిభను కనబర్చి సత్తా చాటి ఎస్ఐ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అదేకోవకు చెందిన విద్యార్థి ఇటుకులపహాడ్‌కు చెందిన నిరుపేద వ్యవసాయ కూలీలపై తాటిపాముల వెంకటేశ్వర్లు-వెంకటమ్మల కుమారుడు తాటిపాముల మధు. ఎస్ఐ ఫలితాల్లో చాలా మంది పేదింటి విద్యార్థులు..మట్టిలో మాణిక్యాలులా.. ఉద్యోగం కొట్టి తమ సత్తాచాటారు. ఓ నిరుపేద వ్యవసాయ కూలీకి చెందిన కుమారుడు ఎస్ఐ ఉద్యోగానికి ఎన్నికైనాడు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన తాటిపాముల మధు ఎస్ఐ ఫలితాల్లో విజయం సాధించాడు. తమ కుమారుడు ఈ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఎస్ఐ జాబ్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు ఆయనను అభినందనల్లో ముంచేస్తున్నారు. కష్టే ఫలి అని మరోసారి పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు నిరూపిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని తెలిసి..చదువుకుని,ఉన్నత శిఖరాలకు ఎదిగారు మధు.తాటిపాముల మధు సక్సెస్ మన అందరికి స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా సోమవారం మధును పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి శేషరాజుపల్లి సునీత రామచంద్ర,వార్డుసభ్యులు డీకే, మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, సైదులు, వంశీ,రాంబాబు పాల్గొన్నారు.

## పశు సంచార అంబులెన్స్‌ను తనిఖీ చేసిన ప్రాజెక్టు ముఖ్య నిర్వాహాధికారి

హాలియా, ప్రభాతవార్త.



అగస్టు 7: నాగార్జునసాగర్ నియోజకవర్గానికి కేటాయించిన పశు సంచార సేవల అంబులెన్స్‌ను రాష్ట్ర ప్రాజెక్టు ముఖ్య నిర్వాహాణాధికారి డాక్టర్ బాలేష్ మిశ్రా సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంత రైతులకు ఈ సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. అంబులెన్స్‌కి సంబందించిన రికార్డులు, వైద్య పరికరాలు, మందులను సమర్ధవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమలో జిల్లా మేనేజర్ అబ్దుల్ రహీం, అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో నవజాత శిశువు మరణాలు నివారించవచ్చు: సీడీపీవో పద్మావతి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7:



బిడ్డ పుట్టిన గంట లోపు తల్లిపాలు ప్రారంభించడం వల్ల 22 శాతం నవజాత శిశువు మరణాలు నివారించవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలల్లో భాగంగా హాలియా పీహెచ్ సీలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పుట్టిన అరగంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల అది బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, డబ్బా పాలు, తేనే, గ్లూకోజ్ వాటర్ ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్స్‌కు గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మొదటి అరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారను. అరు నెలల నిండిన తర్వాత బాలామృతంతో పాటు ఇంట్లో వండే అహార పదార్థాలు అలవాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఎంపీడీవో అజ్గర్ అలీ, సూపర్‌వైజర్లు రమాదేవి, సరిత, నాగమణి, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, సంఘ బంద లీడర్స్, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వారికి న్యాయం జరిగేలా చూడాలని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు పారిశుద్ధ్య కార్మికులు.తమ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి తమ వినతిని వినిపించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో నరుకుడబిందెల నర్సింహ్మా, చిక్కుల్ల రమేశ్, దండు లింగయ్య, ఉసిగ మల్లేశం, మంద పరశురాం, పూలమ్మ, యాదమ్మ, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం


గుర్రంపోడ్, ఆగస్టు 07, ప్రభాతవార్త:



సోమవారం మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సరళ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలను ప్రారంభించాలని తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు త్రాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి మరియు విటమిన్ ఏ ఎక్కువగా కలిగి ఉంటారని తెలిపారు. ముర్రుపాల శిశువు తీసుకోవడం వల్ల మరణాలు రేటు 22శాతం తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె దవఖాన డాక్టర్ సుచిత్ర మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు క్యాన్సర్ బారిన పడకుండా మరియు తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె. మంజుల, టి.రాధ, పి. విజయలక్ష్మి, సిహెచ్ తారకమ్మ, సువర్ణ, వరలక్ష్మి, ఏ.డబ్ల్యూ.టి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 58, 59 కింద అర్హులకి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 7:



జీవో 58, 59 కింద ధరకాస్తు చేసుకున్న హాలియాలోని షిరిడీ సాయిప్రతాప్‌నగర్, గంగారెడ్డినగర్ ప్రజలకు అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తుదారులు సోమవారం వినతి పత్రం అందజేశారు. 2015 సంవత్సరంలో 122 మంది ధరఖాస్తు చేసుకున్నామని ప్రభుత్వం చెప్పిన విధంగా 25 శాతం డీడీ చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేశామని నేడేమె అన్‌లైన్‌లో పేర్లు కనిపించడం లేదంటూ అధికారులు, సమాదానం ఇస్తున్నట్లు వినతి పత్రంలో తెలిపారు. తక్షణమే విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొయినుద్దీన్, నామని సైదులు, కూరాకుల శ్రీను, జూపల్లి కోటేష్, జంపాల అనంద్, పాశం బంగారురెడ్డి, పెడెం లక్ష్మమ్మ, చిందె సాయి, అనుముల లక్ష్మమ్మ, మెగావత్ సోముల, కాతోజు ఎల్లయ్యచారి, అనుముల వెంకన్న, తన్నీరు మనీ, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## పానగల్లు కళాశాలలో రిపోర్టు చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎంసెట్ 2023 ఇంజనీరింగ్ విభాగంలో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంగనీరింగ్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 9 నుండి పానగల్లు క్యాంపస్ కళాశాలలో సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్డులు మరియు తల్లిదండ్రులు గమనించి సమయంతోపు రిపోర్టు చేయాలని సూచించారు.మరిన్ని వివరాలకు , సందేహాల నివృత్తికి అధ్యాపకులు డా॥విజయ్ కుమార్ 9490565566, శివశంకర్ 9440167671లపై సంప్రదించాలని తెలిపారు.

## ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మహాత్మ జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న జూనియర్ కళాశాలల్లో వివిధ గ్రూప్‌లలో మిగిలిన సీట్లకు తేది 09.8.2023 (బుధవారం) స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు బి.సి. గురుకులాల ఆర్‌సిఓ ఉమ్మడి నల్లగొండ షకీన్ తెలిపారు. బాలుర జూనియర్ కళాశాల్లో యంపిసి, బైపిసి, సీఈసి మరియు యంఈసి గ్రూప్‌లలో ఖాళీలు ఉన్నాయి. బాలికల జూనియర్ కళాశాలల్లో బైపిసి గ్రూప్ యందు ఖాళీలు ఉన్నాయి. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు తేది 09.08.2023 బిసి గురుకుల నల్లగొండ న్యూ బాలికల పాఠశాల (రెడ్డి హాస్టల్) దేవరకొండ రోడ్, నల్లగొండ నందు ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసుకోగలరు. అడ్మిషన్ కోరు విద్యార్థులు మాత్రమే స్వయంగా సర్టిఫికేట్‌లతో హాజరుకాగలరు.

## గద్దర్ మృతి తీరని లోటు : గద్దపాటి

కట్టంగూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రజాగాయకుడు, యుద్ధనౌక గద్దర్ మృతి తీరని లోటని మాజీ రెఫరెండమ్ సర్పంచి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గద్దపాటి దానయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన కట్టంగూర్‌లో మాట్లాడుతూ గద్దర్ మరణవార్త విప్లవోద్యమకారులను, కళాకారులను, తెలంగాణ అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. గద్దర్ తన జీవితాంతం ఆటా,పాటలతో విప్లవోద్యమానికి ఊపిరిలు ఉదారన్నారు. ఎన్నోపాటల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన గొప్ప కళాకారుడు గద్దర్ అని దానయ్య కొనియాడారు. ఈ సందర భంగా గద్దర్‌తో తనకు పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

## యాదవ మహాగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కేతేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:



సోమవారం కేతేపల్లి మండలంలో వాల్ పోస్టర్ ఆవిస్కరణ జరుపబడినది. కావున యాదవ సోదరులు అంతా ఐక్యతగా భారీ ఎత్తున వచ్చి నేడు హైద్రాబాద్‌లో ఇందిరాపార్క్‌లో జరగబోయే యాదవ మహాగర్జన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుగుడు రవియాదవ్ మన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేకల రాములు యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు శెట్టివంశీ మోహన్, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నర్సయ్య యాదవ్, మాధవరం ఎంపిటిసి నోముల జనార్ధన్, కేతేపల్లి సర్పంచ్ జగన్ని ముత్తమ్మ, ఉప్పల స్వామి లింగయ్య యాదవ్, వీరబోయిన అబ్బాయి, ఎర్రయ్య, జటంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల పోరు గొంతుక గద్దర్

*మునగాల, ఆగస్టు 7 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల పోరు గొ ంతుక గద్దర్ అని, ఆయన మరణంతో ప్రజా గొంతుక మూగబోయిందని మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనంలో సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మాట, పాటలతో సమాజంలో చైతన్యం తీసుకువచ్చి ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే తత్వం అలవాటు చేశారని, ఆయన పాటలు కాలక్షేపం కోసం కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద య్యమంలో కీలక పాత్రను పోషించాయన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన రాసిన పాటలు ప్రతి ఒక్కరి నాలుకపై సజీవంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలకా



నరేందర్‌రెడ్డి, అర్వపల్లి శంకర్, సీతారాం, మామిడి చిన్నరాములు, జక్కుల వీరేశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, బచ్చలకూరి స్వరాజ్యం, నారగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*అనంతగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచా యితీ కార్మికులకు సోమవారం వారు సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల గురించి ప్రభు త్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయ మైన సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మి కులను పంచాయితీయ కార్యదర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్



వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జుట్టుకొండ వీరయ్య, సాదే కోటేశ్వరరావు, గోపతి భిక్షమయ్య, కార్మికులు సత్యనారాయణ, వీరబాబు, విజయ్, సురేష్, హనుమంతు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుకు ఎంపికైన శ్రీరంగాపురం

*నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే స ్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డుకు మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయితీ ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిపై షార్ట్ ఫిల్మ్ చిత్రీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అవార్డుకు ఎంపిక కావడంతో షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ నిర్వహించారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

*అనంతగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాలవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం లో సోమవారం తల్లి పాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ బెల ్లంకొండ నాగేంద్రమ్మ ధనమూర్తి, ఎంపిటిసి సంధ్య సైదులు, కార్యదర్శి రజితలు మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లి పాలు అమృతం లాంటివన్నారు. తల్లి పాలన కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. అనంతరం రెడ్డిమళ్ల యశష్‌కు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో పాటు గరి ్భణీలు, బాలింతలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడ వాసవి క్లబ్ బంగారు పతకాల పరంపర

*కోదాడ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ కోదాడ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉదయాస్తమాన సేవా కార్య క్రమాలను గుర్తించి ఆదివారం వరంగల్‌లో జరిగిన క్లబ్ కార్య క్రమంలో అంతర్జాతీయ అధ్యక్షు రాలు పాలకుర్తి గాయత్రి చేతుల మీదుగా వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌కు బంగారు పతకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు పతకాల పరంపర కొనసాగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి గుర్తింపు తమ భాద్యతను మరింత పెంచుతుందని, ముమ్ముంతు ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తూ కోదాడ క్లబ్ సేవలను అన్ని రంగాలకు విస్తరించి క్లబ్ గౌరవాన్ని పెంచుతామన్నారు. గవర్నర్ వంగవీటి గురుమూర్తి, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్‌లు కూడా పెద్ద ఎత్తున సహకరిస్తున్న దాతలకు, క్లబ్ అధికారులకు, ఉపాధ్యక్షులు, గౌరవ సలహాదారులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

*మునగాల, ఆగస్టు 7 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం -1 లో సోమవారం తల్లి పాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా గ్రామ స్థాయిలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొప్పు ప్రమీల మంగయ్య మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లి పాలు అమృతం లాంటివన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, ప్రధానోపాధ్యాయులు కత్తి గోపి, అంగన్‌వాడీ టీచర్ సుజనారాణి, జయమ్మ, కరుణతో పాటు గరి ్భణీలు, బాలింతలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎస్ఐలుగా ఎంపికైన మండల వాసులు

*నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త*

ఎస్ఐ పోస్టులకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. ముగ్గురు మండల వాసులు ఎస్ఐలుగా ఎంపికయ్యారు. బృందావనపురం గ్రామానికి చెందిన కె. తేజ వంశీకృష్ణ ఎఆర్ ఎస్ఐగా, నడిగూడెంకు చెందిన బి. సందీప్‌రెడ్డి ఎఆర్ ఎస్ఐగా, కృష్ణానగర్‌కు చెందిన డి. మధుసూదన్‌రెడ్డి ఫైర్ ఎస్ఐగా ఎంపికైనట్లు కోచ్ పి. నాగేశ్వరరావు తెలిపారు. బిటెక్ పూర్తి చేసిన ముగ్గురు యువకులకు మూడు, నాలుగు నెలల పాటు నడిగూడెంలో శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎంతో కష్టపడి వారు చదవడంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారు. తల్లిదండ్రుల సహకారం, కోచ్, స్నేహితుల ప్రోత్సా హంతో ఎస్ఐలుగా ఎంపికయ్యామన్నారు. వారి ఎంపిక పట్ల పలువురు యువకులు హర ్షం ప్రకటిస్తూ అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 39వ రోజుకు చేరిన స్వీపర్ల నిరహార దీక్ష

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

*నడిగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు సమస్యలు పరిష ్కరించాలని కోరుతూ చేపట్టిన నిరహార దీక్ష సోమవారం 39వ రోజుకు చేరింది. జూన్ 30న వారి దీక్షను ప్రారంభించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో దీక్ష చేస్తూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నట్లు, 39 రోజులుగా సమ్మె చేస్తుండడంతో వేతనాలు రాక ఉపవాసాలు ఉండాల్సి న పరిస్థితి నెలకొందంటున్నారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం స్వీపర్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పే స్కేల్ ఇవ్వాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అభ్యర్థుల అర్హతలను బట్టి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని స్వీపర్లు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలల్లో ఒక వైపు స్కావెంజర్లు లేక మరో వైపు తాము దీక్షలో ఉండడంతో పనులు స్తంభించిపోతున్నాయని పేరొ ్కన్నారు. దశాబ్దాల తరబడి పనిచేస్తున్న తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్వీపర్లు కోరుతున్నారు.

## గద్దర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*కోదాడ రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త*



ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు అన్నారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తన గళంతో దోపిడి వర్గాలపై తప పాటలతో యుద్ధం చేసిన యోధుడు అని, తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి ప్రయోజనాల కోసం కడవరకు పోరాడిన ఘన చరిత్ర ఉందన్నారు. నేటి తరం, జర్నలిస్టులు సైతం ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పేదల పక్షాన పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, మరికంటి లక్ష్మణ్, గంధం వెంకటనారాయణ, కుడుముల సైదులు, చింతలపాటి సురేష్, గోపాలకృష్ణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, చీమ శేఖర్, హమీద్, మాతంది సైదులు, సిరికొండ శ్రీను, శ్రీహరి, దినేష్, హరీష్, శ్రీను, ఉపేందర్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కొలిచలం నరేష్, నాగరాజు పాల్గొన్నారు.




# ఆత్మీయ సమ్మేళనంతో ఏకమైన స్నేహితులు

## - ప్రేమ అనురాగాలతో స్నేహితుల దినోత్సవం

<u>మునుగోడు ఆగస్ట్ 7 ప్రభాతవార్త</u>

27 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంతో ఏకమైన స్నేహితులు. ప్రేమ, అనురాగాలతో ఘనంగా నిర్వహించుకున్న స్నేహితుల దినోత్సవం కన్నులపండువగా ఉందని ఇప్పర్తి గ్రామానికి చెందిన బొజ్జ శ్రీను ప్రభాత వార్తతో ముచ్చటించారు. వివరాలలోకి వెళితే మండలపరిధిలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతిచదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు 1995-96 బ్యాచ్‌కు సంబంధించి ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయుల చొరవ వల్లనే నేడు మేం అందరం ఉన్నతస్థాయిలో ఉన్నామన్నారు. తరగతి గదుల లోని జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందపరవశంలో మునిగి పోయామన్నారు. విద్యాబోధనలో నేర్పించిన గురువుల యోగక్షేమాలను తెలుసుకొని సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశామన్నారు. తదనంతరం స్నేహితుల దినోత్సవం జరుపుకొని ఆపద సమయంలో ఒకరికొకరు అండగా



ఉంటామంటూ భరోసా ఇచ్చామన్నారు. ఈ కార్య క్రమంలో గురువులు పాండురంగాచారి, గిరిధర్‌రావు, చం ద్రారెడ్డి, చంద్రయ్య, చంద్రమౌళి, విద్యా కమిటి చైర్మన్ పూల వెంకటేశం, ఆనాటి విద్యార్థులు కె.రవీందర్‌రెడ్డి, మాస జగన్, కాలిన మల్లేష్, పున్నరాజు, మిర్యాల భాస్కర్, జవిని సుధాకర్‌రెడ్డి, గండూరి ప్రకాష్, కవిత, హేమలత, లింగమ్మ, నాగమణి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మృతి విప్లవ ఉద్యమానికి తీరని లోటు

## ....దళిత సంఘాల నాయకులు

<u>చింతపల్లి,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>

ప్రజా కవి గాయకుడు బడుగు బలహీన వర్గాల విప్లవ స్ఫూర్తి సుదీర్ఘకాలం విప్లవ ఉద్యమంతో పాటు ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక ఉద్యమాన్నిరగిలించి తెలంగాణ రాష్ట్ర కోసం బుల్లెట్లను సైతం లెక్కచేయకుండా అలుపెరగని ప్రజా యుద్ధ పోరాట యోధుడు గద్దర్ మృతి చెందడం చాలా బాధాకరం అని చింతపల్లి మండల దళిత సంఘాల నాయ కులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గద్దర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంతోపాటు దేశ వ్యాప్తంగా పేరు గావించబడ్డ గద్దర్ మృతి చెందడం బాధాకరం అని అన్నారు. తెలంగాణలో ఉద్యమాన్ని మొదలు పెట్టిన గద్దర్ ప్రజాస్వామ్యంతో పాటు నీళు,నిధులు,వనరులు మాకే దక్కాలని గొంతెత్తి పాడిన ప్రజా గాయకుడు మూగబోయాడని,ఆయన ప్రజా



సమస్యలను పాలకులకు చేరవేయడంలో చేసిన పోరాటం మరువ లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి సంజీవ, వర్కాల సర్పంచ్ రవి, రాజు నాయక్, శంకర్, వెంకటయ్య, చంద్రయ్య, మొగులయ్య, ఆంజ నేయులు, బాస్కర్‌రాజు, రాకేష్, సైదులు, శ్రీశైలం, నవీన్, అనిల్, క్రాంతి, సైదుల్, నాగరాజు, శిశుపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

<u>చండూరు,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చండూరులో జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత కార్మిక సంఘం అధక్షుడు తిరందాసు శ్రీను ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి మార్కండేయ గుడివద్ద జాతీయ జెండాను సంఘం అధ్యక్షుడు శీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి,సమస్యల సాధనకు అంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటి వెంకటేశం, సంఘం నాయకులు సుధాకర్,కర్నాటి చిన్న, ఓంకారం, గణేష్, రాపోలు వెంకటేశం, యాదగిరి, ఆంజనేయులు, చంద్రమౌళి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపోలు నారాయణ, మాస్టర్ వీవర్ల సంఘం అధ్యక్షులు జూలూరు ఆంజనేయులు, గంజి యాదగిరి, కర్నాటి శ్రీనివాస్, చేనేత సహకార సంఘం కార్యదర్శి కర్నాటి శ్రీను, తిరందాసు ఆంజనేయులు చేనేత సేవాసమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్, కోకన్వీనర్ ఏలె శ్రీను సంగేపు శ్రీను, చిలుకూరి చంద్రశేఖర్, గుర్రం శేఖర్, కర్నాటి యాదయ్య, చెరుపల్లి కృష్ణ,జూలూరు సురేష్,రాఘవేంద్ర, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం

<u>చింతపల్లి,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చింతపల్లి మండలం మోదుగులమల్లేపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్‌జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం తల్లివారోత్సవాలను నిర్వహించి గర్భిణిలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత,ఆయా అనూష, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లివారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు బాదేపల్లి స్వప్న,పారిజాత, ఆయా బక్కమ్మ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో వెంకటాచారి,సూపర్వైజర్ అమృత, ఏఎన్ఎం సరిత, ఆశాకార్యకర్తలు లావణ్య, రాధిక, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి జ్ఞాపకార్థం బెంచీల ఏర్పాటు

<u>చింతపల్లి ,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>


చింతల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో మును కుంట్ల శ్రీకాంత్ గౌడ్ అనే వ్యక్తి ఇటీవల పరమపదించగా, ఆయన జ్ఞాపకార్థంగా అతని టెన్త్ క్లాస్ మిత్రులు వింజమూరు గ్రామంలో గ్రామ



ప్రజలు కూర్చోవ డానికి బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం డాలయ్య, గణేష్, గజ్జ శ్రీను, అనిల్, ఎన్,జగన్ ,కె.జగన్, రామకృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

<u>చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త</u>



క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సుర్కంటి సత్తిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంతటి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా చిరగోని శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా జనగాం సత్యనారాయణ, వట్టిపల్లి మారయచ్య, కార్యదర్శిగా తాటికొండ సత్యనారాయణలతో పాటు సభ్యులుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు కొంపెల్లి వెంకటరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు చీమల వీరేశం, దరిశెట్టి సత్యనారాయణ, బొంగోనిచెర్వు సర్పంచ్ సామ మోహన్‌రెడ్డి, నాయకులు మంకాల లింగయ్య, ఎండి ఖాజాపాషా, స్వామి, ఏనుగు అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణిలకు వైద్య పరీక్షలు

<u>చండూరు,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు సోమవారం గర్భిణి స్త్రీలకు వైదనయ పరీక్షలు నిర్వహించారు. అదేవిదంగా వారికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.ఇక నుండి వారంలో రెండు రోజులు గర్భిణీ స్త్రీలకు వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు మద్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాస రాజు మాట్లా డుతూ గర్భిణి స్త్రీలు పోషకాహారం తీసుకోవడంవల్ల వారు ఆరోగ్యంగా ఉండ టమే కాకుండా వారికి పుట్టబోయే సంతానంకూడా ఆరోగ్యంగా, మానసిక ,శారీరక ఎదుగుదల బాగుంటుందని వివరించారు.బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు పూర్తిగాతల్లిపాలనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ సంధ్యా బ్లెస్సి,ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సిడిపివో కవిత, ఏసిడిపివో వెంకటమ్మ, సూపర్వైజర్ వెంకటరమణమ్మ, ఐసిడిఎస్ సూప ర్వైజర్లు, ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కిషన్ నాయక్

<u>చింతపల్లి,7ఆగష్టు,ప్రభాతవార్త:</u>

చింతపల్లి మండలపరిధి వింజమూరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు నూనె జగన్ యాదవ్ కుమార్తె చిన్నారి నత్యాశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలో ఆదివాసి జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట సీనియర్ నాయ కులు ఎండి.ఇమ్రాన్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్, చింతపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోహర్ గౌడ్, మూడిగా మల్లేష్‌యాదవ్, నేనావత్ రాజా నాయక్, తదితరులు ఉన్నారు.

# స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

## - జిల్లా పరిషత్ ముట్టడి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త

మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను వెంటనే రెగ్యులర్ చేయాలని సిఐటియు రా ష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీరాజ్ స్కూల్స్ స్వీపర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 43వరోజు సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ముట్టడించి రెండు గంటలపాటు ఉద్యోగులందరు బయట నిలబడి ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఈవో కాంతమ్మకు వినతిపత్రం సమర్పించారు. మహిళ స్వీపర్లు డిప్యూ టి సిఈఓ కాళ్లపై పడి వేడుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ 43రోజులుగా ఆందోళన చేస్తున్న అసెంబ్లీలో ప్రతిపక్షాలు స్వీపర్ల వేతనాలు పెంచాలని కోరినా ముఖ్యమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. స్వీపర్లందరు ఎసీ్స, ఎస్టీ, బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుబీమగాని గణేష్, తెలం గాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్‌యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి ముట్టడిలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్వీపర్ల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నామన్నారు. ఈ ముట్టడి కా ర్యక్రమం లో పంచాయితీరాజ్ స్కూల్ స్వీపర్స్‌యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు పనస నర్సింహ గౌడ్, ఉపాధ్యక్షులు పి.ఎల్లయ్య, ఎండి.సత్తార్, మహిళ అధ్యక్షు రాలు ఈ.పూలమ్మ, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్,యాదగిరి, కోశాధికారి వెంకటనారాయణ, సహాయ కార్యదర్శులు లింగయ్య, మేడిగ నాగయ్య, ఇసా మ్రయిల్, స్వామి, వి.కోటయ్య, దేవి, కృష్ణవేణి, చెన్న కృష్ణయ్య, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.






# ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం, భూమిని రక్షించుకుందాం

## .....బాలశౌరి

చండూరు,7ఆగష్టు,ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం,మన భూమిని రక్షించుకుందాం అనే కార్యక్రమంపై డాన్‌బోస్కో కళాశాలలో సోమవారం ఫాదర్ బాలశౌరిరెడ్డి ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భూమిని,ప్రకృతిని కాపాడటంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించా లని అన్నారు.వాడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు కుప్పలుగా వచ్చి భూమిని నిస్సారవంతంగా చేస్తాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెల్ఫేర్ సభ్యురాలు దివ్యశ్రీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని,సారవంతమైన పంటలు పండే విదంగా భూమిని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు వినోద్‌కుమార్, శ్రీనివాసులు, టిఎన్ చారి, కిరణ్ కుమార్, కృష్ణయ్య, రమేష్, మహమూద్, మధుర, అనిత,రజిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మృతి సమాజానికి తీరని లోటు

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమ గళం, ప్రజా గాయకుడు, ప్రజా యుద్దనౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పేర్కొన్నారు. ఆదివారం ప్రజా యుద్ద నౌక గద్దర్ మృతి చెందడంతో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి ఆయన పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానంతో ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాల వైపు మళ్లించి మహా నాయకుడు గద్దర్ అని, మార్క్స్, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయిన విప్లవ వీరుడు ప్రజా యుద్దనౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన బూనారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గుండ్రాంపల్లికి వచ్చి అమరుల స్మారక స్థూపానికి నివాళులర్పించి తన మాట, పాట, ఆటలతో ప్రజలను ఉర్రూతలూగించి నిజాం ఆగడాలను ఎత్తిచూపి ఎర్ర జెండా గొప్పతనాన్ని ప్రజలకు అండగా ఉన్న విషయాలను వివరించారు. గద్దర్‌తో గుండ్రాంపల్లి గ్రామ ప్రజలకు విడదీయలేని సంబంధం ఉందని గుర్తు చేశారు. సమాజ మార్పు కోసం దేశంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా కుల నిర్మూలన కోసం మహిళల, అణచివేతకు వ్యతిరేకంగడా మహిళల హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం పోరాడారన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసిన గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, సిపిఎం గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బుస్సు వరప్రసాద్, వార్డు సభ్యుడు గోపగోని నర్సింహ, నాయకులు దుబ్బ కుమారస్వామి, పానుగుళ్ల వెంకటేశం, మారగోని అంజయ్య, బొడిగె బక్కశెట్టి, ఎండి గాలీబ్, మదార్, రాములు, గోపగోని అచ్చులు, బొడిగె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి మేలు

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజా అన్నారు. చిట్యాల మండలంలోని వెంబావి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలన్నారు. ఈ ముర్రు పాలు పట్టించడం వలన రోగ నిరోధకశక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడో నెల నుండి అనుబంధ ఆహారం ఇస్తూ పాలను రెండు సంవత్సరాల వరకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, సిఆర్‌పి జాన్‌కిషోర్, వివోఏ ఉమా, ఆశా కార్యకర్తలు లక్ష్మి, గ్రామస్తులు భిక్షపతిగౌడ్, నక్కి మల్లమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చిట్యాల, ఆగస్టు 7 ప్రభాతవార్త




చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల(3150) నూతనంగా ఏర్పడిన కమిటీ ప్రమాణ సీ్వకార మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ బుసిరెడ్డి శంకర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడిగా గుండెబోయిన సైదులు, ప్రధాన కార్యదర్శిగా మారగోని రమేష్, కోశాధికారిగా ఎడ్ల శ్రీశైలం, ఉపాధ్య క్షులుగా కొత్తూరు రాము, గాలి యాదగిరి, అడ్మినిస్ట్రేటివ్ గడ్డం సత్తిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఖమ్మంపాటి నరసింహ, ట్రైనర్ చిరబోయిన యాదయ్య, డైరెక్టర్ యూత్ సర్వీస్ కమ్మలపల్లి సత్యనారాయణ, డైరెక్టర్ కమ్యూనిటీ సభ్యులు మేకల భిక్షం, డైరెక్టర్ క్లబ్ సర్వీస్ నరేందర్‌కుమార్, డైరెక్టర్ రోటరీ ఫౌండేషన్ షేక్ ఖాసి, జంగిలి సైదులు, కొత్తపల్లి నవీన్, కడారి సత్యనారాయణ, వరకాంతం భాస్కర్‌రెడ్డి, వంగాల సాయి, ఏనుగు రవీందర్‌రెడ్డి, పెందుర్తి శ్రీనివాస్‌లతో ప్రమాణ సీ్వకారం చేయించి మాట్లాడారు. అనంతరం రోటరీ క్లబ్ చైర్మన్ బుచ్చిరెడ్డి చిట్యాలకు చెందిన యువకులకు క్రికెట్ క్రీకడా కిట్‌ను బహూకరించారు.

# సత్తమ్మ మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు శివశెట్టి గౌరయ్య మాతృమూర్తి శివశెట్టి సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదనకర్మ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, పార్టీ నాయకులతో కలిసి హాజరై సత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కా ంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, మండల నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ కృష్టయ్య, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తుల సత్తయ్య, అన్నెబోయిన రమేష్, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రయ్య, దుబ్బ కుమారస్వామి, అంబాల ప్రవీణ్‌కుమార్, వరకాంతం అంజిరెడ్డి, పంతంగి రామారావు, బుస్సు మధుసూదన్, కామాటి లింగయ్య, రెడపాక యాదయ్య, నమ్ముల కిరణ్‌కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చౌటుప్పల్ విద్యార్థులు

చౌటుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని బిఎం సార్థ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో చౌటుప్పల్‌కు చెందిన ట్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని చేనేత ఉత్పత్తుల దుస్తులతో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొని మంత్రి కేటిఆర్ చేత ప్రశంసజలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన మండల ఏర్పాటు దిశగా....

## 7ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

భౌగిళిక పరంగా అన్ని అర్హతలు ఉండడంతో పాటు, ప్రజలకు పాలనాపరమైన సౌలభ్యాలకోసం అమ్మనబోలు గ్రామాన్ని పరిసర 14 గ్రామాలతో కలిపి నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా ఆయా గ్రామాల ప్రజల ఆకాంక్షలు మరియు వారి వినతుల నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామాల ముఖ్యులతో సోమవారం పల్లెపహాడ్ గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ కే.శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.అమ్మనబోలు మండల ఏర్పాటు విషయమై చర్చించి అన్ని గ్రామపంచాయితీలు కలిసి ఏకాభిప్రాయానికి వచ్చి తీర్మానం చేసి ఎమ్మెల్యేకు నివేదించారు.దీనిపై ఆయన సానుకూలంగా స్పందిచినట్లు సమాచారం.పార్టీలతో సంబంధంల లేకుండా మండల ఏర్పాటు చేయిస్తే అందరం ఏకమవుతామని గ్రామపెద్దలు తెలిపారు.వివిధ ప్రాంతాలలో కూడా నూతన మండలాలు ఏర్పాటు చేస్తున్న నేపధ్యంలో ఇదే మంచి అవకాశమని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు ఎమ్మెల్యేను కోరారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, అమ్మనబోలు సర్పంచ్ బద్దం రాంరెడ్డి, ఉపసర్పంచ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు బొడిగె భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం - ఎంపిపి

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరికీ మంచి ఆరోగ్యం అందించడమనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నారనకట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం ఐసిడిఎస్ నకిరేకల్ ప్రాజెక్టు , నార్కట్‌పల్లి సెక్టార్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య లక్ష్మి భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా గర్భిణీలకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను వివరించడంతో పాటు వారికి మంచి పౌష్టికాహారాన్ని కూడా అందజేస్తున్నామని సూపరవైజర్ సరిత తెలిపారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి బ్రాహ్మణ వెల్లెంల సబ్‌సెంటర్ నుండి వచ్చిన 23 మంది గర్భిణీలకు భోజనం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి



వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు , వైద్యాధికారి డా॥రామకృష్ణ, సిహెచ్ఓ శ్రీరాములు, హెల్త్ సూపరవైజర్ చంద్రకళ, ఏఎన్ఎమ్ శ్రీనమ్మ, అంగన్‌వాడి టీచర్లు మౌనిక, సుకన్య, రేణుక,సబ్‌సెంటర్ నుండి వచ్చిన గర్భిణీలు పాల్గొన్నారు.అనంతరం వారికి ఎస్ఏఎమ్ చిల్డ్రన్ మెడికల్ ఆఫీసర్‌కి రెఫర్ చేశారు.

## కేసులకు భయపడకూడదు - ఆర్.కృష్ణయ్య

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రజలకు అందుబాటులో లేకుండా ఇబ్బందులకు గురిచేసే అధికారుల భరతం పట్టాలని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలను కేసులకు భయపడకూడదని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని బిసి సంగం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. కార్పొరేట్ యాజమాన్యాలు పేద విద్యార్థుల రక్తం తాగుతున్నా పట్టించుకోని డిఈఓ ఆఫీస్‌కు తాళం వేసేందుకు నిరంతరం అలుపెరగని ఉద్యమాలు చేస్తున్న మిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్‌ను సోమవారం హైద్రాబాదులోని బిసి భవన్‌లో అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులకు అభివృద్ధికి చేసే ఉద్యమాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నట్లు మోదీరాందేవ్ తెలిపారు.

## ప్రజాగాయకుని మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల నార్కట్‌పల్లి మండల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.సోమవారం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.తెలంగాణ సాధన ఉద్యమంలో ఆయన చేసిన సాహిత్య సేవను కొనియాడారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, పుల్లెంల నర్సింహ్మా, జనిగె కనకయ్య, గడనడం పశుపతి, మట్టిపల్లి శ్రీనివాస్, మహేశ్, కమ్మాలపల్లి మల్లేష్, బోడ శంకర్, ఇడుకుళ్ళ సంపత్, మేడబోయిన ఐలయ్య, తెలుసూరి నర్సింహ్మా, జక్కలి రవి, జనిగె శంకర్, బైరోజు సతీష్, మాదాసు విజయ్, కడారి శ్రీను, దాసరి రమేశ్,జటంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

కేతేపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త :




సోమవారం మండల వ్యవసాయ అధికారి, కేతేపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి వీరేష్ కలిసి గుడివాడ గ్రామంలోని రైతుల వరి పొలాలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం వరి పొలాలు నాట్లు వేసి 15 నుండి 20 రోజుల మధ్యలో ఉన్నాయి. కావున రైతులు కలుపు మందుల పిచికారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోగలరు. కలుపు మందులను ఇతర మందులతో కలిపి పిచికారి చేయరాదు. అలాగే మోతాదుకు మించి పిచికారి చేయరాదు. ప్రస్తుతం తుంగ, గరిక, వాడిపిలి నివారణకు పెనక్సులం మరియు సైహలేఫోప్ మందును 800యంఎల్/ ఎకర పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసు మేరకే వినియోగించాలి. నత్రజని ఎరువును 3సమభాగాలుగా చేసి 1/3 భాగం విత్తిన 15 నుండి 20 రోజులకు, మిగతా రెండు భాగాలు పిలక దశలో మరియు చిరుపొట్టు దశలో వేసుకోవాలి. ఈ విధంగా రైతు సోదరులంతా తమ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వరి పొలంలో తగు నివారణ చర్యలను చేపట్టాలి. కార్యక్రమంలో యంఏఓ పురుషోత్తం, ఏఈఓ వీరేష్, రైతులు భద్రయ్య, జానకిరామ్, నరేష్, సూరయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ముఖ్య నాయకుల మీటింగ్

కేతేపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ఆగస్టు 11న నల్లగొండకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పర్యటన దృష్ట్యా సోమవారం కేతేపల్లి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రాంచంద్రయ్య, జిల్లా నాయకులు తాడోజు నర్సింహ, రాచకొండ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శులు బెజవాడ సతీష్ పిట్టల వెంకట్, మండల కోశాధికారి ఐతగోని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ వార్త

## టిఎస్ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం పట్ల హర్షం

నకిరేకల్, ఆగస్ట్ 07 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసిఆర్ టిఎస్ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల నకిరేకల్‌లో టిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణి చేసి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్, రవాణా శాఖ మంత్రి, చైర్మన్, బిల్‌ను ఆమోదం తెలిపిన గవర్నర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఎ ంఏ మన్నాన్, నాగాచారి, జి.వెంకటేశ్వర్లు, రమేష్, వేమరెడ్డి, పురం పుల్లయ్య, ఖలీల్, రామోజి, పరమేష్, శంకర్, శ్రీనివాస్, జానయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫండ్ చెక్కు అందజేత

నకిరేకల్, ఆగస్ట్ 07 ప్రభాతవార్త :



నకిరేకల్ పట్టణానికి చెందిన కొండ పద్మకు సిఎం రిలీఫండ్ క్రింద మంజూరైన రూ.3 లక్షల 50 వేలు చెక్కును నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ధరఖాస్తు చేసుకున్న వారందరికి సిఎం కేసిఆర్ సహాయ నిధి మంజూరు చేసి ఆదుకుంటున్నారన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పట్ల దేవుడు : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఆగస్ట్ 07 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పట్ల దేవుడని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని నిమ్మ మార్కెట్‌లో రూ.3కోట్లతో సిసిరోడ్డు, కాంప్లెక్స్ తదితర అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సిఎం కేసిఆర్ పాలనలో మార్కెట్‌లు బలోపేతమయ్యాయన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు సరఫరా చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. రైతులకు రూ.1లక్షలోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఆయా చైర్మన్‌లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అధికారులు పంట నష్టం అంచనా వేయాలి : ఎమ్మెల్యే బొల్లం



మోతె, ఆగస్టు 7, ప్రభాతవార్త: అధికారులు పంట నష్టం అంచనా వేయాలని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం గ్రామాలలో వరదల కారణంగా నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. పంట పొలాల్లో రైతులను పరామర్శించి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులు అధైర్య పడవద్దని పంట నష్టపరిహారాన్ని తప్పకుండా అందిస్తామన్నారు. అధికారులకు పంట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు. ఏకకాలంలో 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా సహాయం అందిస్తారని భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వరద ముప్పుకు గురి అయ్యే ప్రాంతాల రైతాంగానికి ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక ప్యాకేజీ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేగు బంధం ఉందన్నారు. సాధ్యమైనంత త్వరగా పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి రామారావు, తాసిల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ వెంకటచారి, వ్యవసాయశాఖ అదికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మండల యూత్ అధ్యక్షులు పాషా, రామకోటి, మిక్కిలినేని సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు కోటేష్, మల్సూర్, ఎంపీటీసీలు సంధ్ర మధు, మద్ది మదుసుదన్‌రెడ్డి, నగేష్, నాయకులు సీతారాములుగౌడ్, గుల్ల శ్రీను, దేవయ్య, శేఖర్, కండక్టర్ వెంకన్న, నాగేశ్వరరావు, ప్రభంజన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోండి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గృహలక్ష్మి పథకం అమలంతా ఆన్‌లైన్‌లోనేనని, గృహలక్ష్మి ఇంటిని మహిళ పేరిటే మంజూరు చేస్తారని, ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఖాళీ స్థలం ఉండాలని, లబ్ధిదారుడు లేదా ఆ కుటుంబసభ్యుల పేరిట ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, లబ్ధిదారుడు తనకు నచ్చిన పద్ధతిలో ఇంటిని నిర్మించుకోవచ్చునని తెలియజేశారు. ఈ పథకం రెండు పడకల ఆర్సీసీ ఇంటి నిర్మాణానికే వర్తిస్తుందని, లబ్ధిదారుడు అదే ప్రాంతానికి చెందిన వారై ఉండాలని, ఆధార్/ ఓటర్ ఐడీ కార్డులు ఉండాలని, బ్యాంకులో ప్రత్యేక ఖాతాను ఓపెన్ చేయాలని, ఇప్పటికే ఆర్సీసీ రూఫ్‌తో కూడిన ఇల్లు ఉన్నా, జీవో నెం.59 కింద లబ్ధి పొందిన పథకం వర్తించదని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలోని లబ్ధిదారుల్లో ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 10 శాతం, బీసీ, మైనార్టీలు కలిపి 50 శాతం ఉండాలని, మొత్తం లబ్ధిదారుల్లో ఐదు శాతం దివ్యాంగులు అయి ఉండాలని సూచించారు. ధరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారుల పేరు, భర్త పేరు, కులం, ఆధార్‌కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ (రేషన్) కార్డు, దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికేట్, ఫోన్ నెంబర్‌లను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలియజేశారు. కావున ఈ సదావకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# పాప మృతిపై అధికారుల విచారణ

### తమ పాప మృతికి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పాప తల్లిదండ్రుల ఆరోపణ

### విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపిన అధికారులు



**తుంగతుర్తి 07 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సమయంలో పాప మృతిపై చెందిన సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు హుజూర్‌నగర్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ వనజలను విచారణ అధికారులుగా నియమించారు. దీంతో వీరు ఇరువురు సోమవారం తుంగతుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత మహిళ, భర్తతో పాటు బంధువులను జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాము ప్రసూతి కోసం ఉదయం 6 గంటలకు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చామని కానీ సిబ్బంది ఒంటి గంట వరకు తమను వెయిట్ చేయించి నార్మల్ ప్రసూతి వైద్యం చేస్తామని థియేటర్‌లోకి తీసుకెళ్లారని చెప్పారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లేకుండా ప్రసూతి వైద్యం ఏలా చేస్తారని తాము ప్రశ్నిస్తున్న తమ మాట వినకుండా ప్రసూతి చేయడంతో అది వికటించడంతో తమ పాప మృతి చెందిందని ఆరోపించారు. ప్రసూతి వద్దని తమ బిడ్డను సూర్యాపేటకు తీసుకపోతామని చెప్పిన వినకుండా ప్రసూతి చేసి చనిపోయిన బిడ్డను తమ చేతిలో ఉంచారని ఆరోపించారు. తమ పాప మృతికి హాస్పటల్‌లో సిబ్బంది కారణమని ఆరోపించారు. అదే గైనకాలజిస్ట్ లేడీ డాక్టర్ ప్రసూతి వైద్యం చేయించినట్లయితే తమ పాప బ్రతికేదని అన్నారు. దీంతో ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి సమయంలో డాక్టర్ పర్యవేక్షణలో న్మార్ల్ డెలివరి జరిగిందా లేదా అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుండి లిఖితపూర్వకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాప మృతిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేశామని నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, డాక్టర్ చందునాయక్, డాక్టర్ ఝాన్సీతో పాటు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

## –రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూరు ప్రభాతవార్త :** మోత్కూరు మండల రైతుబందు సమితి అధ్యక్షులు కొండ సోంమల్లు వ్యవసాయ క్షేత్రంలో 3 ఎకరాల్లో సోమవారం ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై, మొదటి మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని, కాబట్టి జిల్లాలోని రైతులు ఆయిల్ సాగు వైపు రావాలన్నారు. ఈ కార్య క్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, అడ్డగూడూరు మండల రైతుబందు సమితి అధ్యక్షుడు తీపిరెడ్డి మేఘారెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి నసీమ, ఏఈఓ అశోక్ కుమార్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత, రైతులు లెంకల వేణు, పసునూరి రాంరెడ్డి, కన్నెబోయిన లింగం, బొడిగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక మ్యూజియం నిర్మాణంకు ప్రభుత్వ భూమి అప్పగింత



**నాగారం 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బుద్దిష్ట్ మ్యూజియం ప్యానల్స్ ప్రదర్శనకు బుద్దుని గుట్ట కింద ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 658లో 30 గుంటల విస్తీర్ణం గల భూమిని పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్‌కు మండల తహసీల్దార్ బ్రహ్మయ్య సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మ్యూజియం ఉన్న భవనం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలిక భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని పురావస్తు శాఖ సంప్రదించిందని మ్యూజియం మన మండలంలో ఉన్నట్లయితే ఇక్కడి ప్రజలకు యువతకు ఉపాధి కలుగుతుందని ఉద్దేశంతో 30 గుంటల ప్రభుత్వ భూమిని పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. 30 గుంటల భూమిలో మ్యూజియంకు తాత్కాలిక షెడ్ నిర్మాణం ఏర్పాటు చేసి భవిష్యత్తులో అందమైన వాతావరణంలో అద్బుతంగా మ్యూజియంకు పక్క భవన నిర్మాణంను ఏర్పాటు చేస్తామని పురావస్తు శాఖ వారు తెలిపారని సూచించారు. అనంతరం పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామునాయక్ తహసీల్దార్ బ్రహ్మయ్యతో కలిసి తాత్కాలిక నిర్మాణంకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, పంచాయతీరాజ్ డిఈ కొండయ్య, ఆర్ఐ లక్ష్మినారాయణ, పంచాయతీరాజ్ ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేలా కృషి చేయాలి : డిఈవో భిక్షపతి



**త్రిపురారం, 7ఆగష్టు, ప్రభాతవార్త :** పేద మద్యతరగతి విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక దేవాలయాలుగా భావించి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరిచేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల ప్రణాళికతో అమలు చేస్తున్న ఈ కార్యమ్రంలో మూడో విడత ద్విభాష పద్ధతిలో పాఠ్యపుస్తకాలు రూపొందించారని, విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్లంను ఒక భాషగా బోధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు హ్యాండ్‌బుక్, ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అనుసంధానం చేస్తూ నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణాత్మక, నాణ్యమైన సామర్థ్యాలను పెంపొందించుకునేలా వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. డిఈవో వెంట ఎంఈవో బాలాజి నాయక్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వెంకన్ననాయక్; స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ మలయ్య, మధుకమార్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగ పూర్తి చేయాలి

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కోటి మొక్కలు నాటే లక్ష్యం

### వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా అనుకున్న లక్ష్యాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తిగావించాలని అందుకు అనుగుణంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ సత్వరమే అందేలా చూడాలన్నారు. గృహలక్ష్మి, ఇళ్ల పట్టాల పంపిణీ, జీవో 59, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, దళిత బంధు పథకాలను సమర్థవంతంగా అమలు చేసి అర్హులకు పథకాలు అందేలా చూడాలన్నారు. జిల్లాలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి గుంతలు తవ్వాలని సీఎస్ ఆదేశించారు. మొక్కలు నాటే ప్రక్రియ రెండు వారాల్లో పూర్తిగావించాలన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి జిల్లాకు గొర్రెల యూనిట్‌ల పంపిణీ లక్ష్యం రెట్టింపు చేశామన్నారు. బిసి కుల వృత్తుల లక్ష రూపాయల ఆర్థిక సహాయం మొదటి విడతలో ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 300 మంది లబ్దిదారులకు అందించనున్నట్లు, ఎంపిక చేసిన లబ్దిదారులకు ఆగస్టు 10లోపు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చెక్కులు పంపిణీ చేయించాలన్నారు. మైనార్టీల సంక్షేమానికై లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గృహలక్ష్మి పథకం అమలులో భాగంగా తహసీల్దార్, మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏరా ్పటు చేసి ఆగస్టు 10 వరకు ధరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి గృహలక్ష్మి కింద 3 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆగస్టు 25 నాటికి గృహలక్ష్మి ఇళ్ల మంజూరు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కారుణ్య నియామకాలలో భాగంగా 1266 కార్యాలయ సబార్డినేట్ పోస్టులు జూనియర్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో 79 విడుదల చేసిందని సీఎస్ పేర్కొన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ జిల్లాలో ఎక్కువ శాతం పూర్తి అయిందని, పెండింగ్‌లో ఉన్న పట్టాలను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వారం 93 గొర్రెల యూనిట్లు గ్రౌండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరితగతిన యూనిట్లు లబ్దిదారులకు అందేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, జిల్లా స్థాయి అధికారులు సతీష్‌కుమార్, కిరణ్‌కుమార్, సురేష్‌కుమార్, శంకర్, దయానందరాణి, యాదయ్య, రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి ఆగస్ట్ 7 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరేంట్స్, ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదుతో విద్యాశాఖలో కదలిక

### పర్మిషన్లులేని ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈవో

### పది రోజుల్లో అన్నిరకాల అనుముతులు తీసుకోవాలని ఆదేశం

### ఎంఈవో తనిఖీపై విద్యార్థి సంఘాల అసంతృప్తి



**చింతపల్లి ,7ఆగష్టు,ప్రభాతవార్త :** చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విర్ధుదంగా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న నాగార్జున గ్రామర్ స్కూల్‌ను ఎంఈవో గురువారావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో సరియైన మౌలిక వసతులు,సరిపడా మరుగుదొడ్లు లేకుండా, ప్రభుత్వ అనుమతులు లేకున్నా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులతల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు, పిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తల్లిదండ్రులు ,ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదుతో విద్యాశాఖలో కదలిక వచ్చింది.తనిఖీ అనంతరం ఎంఈవో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మంచినీటి కొరత లేకుండా,మరుగుదొడ్లు కల్పిస్తూ, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. అదేవిదంగా బస్ ఫిట్‌నెస్ ,స్కూల్ పరిమిషన్‌కు సంబందించిన డాక్యుమెంట్లు అందజేయాలన్నారు. పది రోజుల వ్యవధిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలను ఏర్పాటు చేయాలని, లేనిఎడల పాఠశాల లైసెన్స్ రద్దు చేస్తూ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**అనుములు లేని పాఠశాలలను రద్దు చేయాలి:**

విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పర్మిషన్ లేని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని ఎడల పాఠశాలల ఎదుట ధర్నా,విద్యాశాఖ కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామని చింతపల్లి మండల ఏఐఎస్ఎఫ్ నేతలు అన్నారు.విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఇదేవిదంగా కొనసాగితే విద్యార్థులకు ముప్పు తప్పదని విద్యావేత్తలు అంటున్నారు.పాఠశాల ప్రారంభంలోనే బడి ప్రాంగణం విస్తీర్ణ,తనిఖీ , ఫీజు,డిపాజిట్ , తదితర రూపాల్లో ప్రైమరీ ప్రాథమికోన్నత పాఠశాలల ఆధారంగా రూ.లక్ష నుండి 2లక్షల వరకు విద్యాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది, అలాగే అగ్నిమాపక శాఖ ఎన్వోసితో పాటు పాఠశాల భవన పటిష్టత , ధృవపత్రాలను కూడా సమర్పించాల్సి ఉంటుంది, అనుమతి పొందాక 10 సంవత్సరాల వరకు గడువు ఉంటుంది. గడువు మీరాక తిరిగి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.ఐతే కరోనా మహమ్మారి ప్రభావంతో పలు పాఠశాలలు ఆర్థికంగా నష్టానికి గురయ్యాయి, ఫలితంగా రెండేళ్లుగా ప్రైవేట్ పాఠశాలల రెన్యూవల్స్ లో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోందని, ఈ నేపథ్యంలో చింతపల్లి మండలలోని పలు ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాధికారి పర్యవేక్షణ లోపం ఏవిదంగా ఉందో అద్దం పడుతుందని ఏఎస్ఎఫ్ఐ నేతలు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# పడమటిపల్లిని మండల కేంద్రంగా చేయాలి

### కలెక్టర్‌కు వినతి



**దేవరకొండ, 7ఆగష్టు, ప్రభాతవార్త :** దేవరకొండ మండల పరిధిలోని పడమటిపల్లి గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం టి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు.డిండి మండలంలోని బ్రాహ్మణపల్లి, వావిల్‌కోల్, ఎరగ్రుంటపల్లి, రామంతపూర్, కందుకూర్, నిజాంనగర్, శాంతి గూడెం, దేవరకొండ మండలంలోని ఎల్లారెడ్డి బావి, ఇద్దంపల్లి, జిల్లపల్లి ,తూర్పుపల్లి, పాతలవత్ తండా, తూర్పుతండ గ్రామాలను కలిపి పడమటిపల్లిని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఎల్లేష్ తెలిపారు.


# సివిల్ ఎస్ఐలుగా సత్తా చాటిన వ్యవసాయ కుటుంబాల యువకులు

**చింతలపాలెం ఆగస్ట్ 7 ప్రభాతవార్త :**

సివిల్ ఎస్ఐ ఫలితాలలో మండలకేంద్రానికి చెందిన గంగిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, యర్రకుంటతండాకు చెందిన వాంకుడోతు నాగేశ్వరరావు అనే ఇరువురు యువకులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం వెల ్లడించిన ఫలితాల్లో సివిల్ ఎస్ఐలుగా ఎంపికయా ్యరు. ఇరువురు కుటుంబాల వారు వ్యవసాయం జీవనంగా కొనసాగిను ్త వారి పిల్లలను చదివించారు. ఇరువురు యువకులు ఎస్ఐలుగా ఎంపికై తల్లిదండ్రుల కలలను సాకారం చేశారు. దీంతో వారి కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఎంపికైన ఇరువురు యువకులకు వారి గ్రామపెద ్దలు అభినందనలు తెలిపారు. మా



తల్లిదండ్రులు చదివించుటకుచాలా కష్టపడ్డారని తెలిపారు. మా తల్లిదం డ్రుల కలను సాకారం



చేసిందుకు చాలా గర్వంగా ఉందని తెలుపుతు హర్షం వ ్యక్తం చేశారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



**దేవరకొండ, 7ఆగష్టు, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.5177కోట్ల స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని, గురుకుల, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డివో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, నాయకులు కిరణ్, శ్రీకాంత్, రాజేష్, మల్లేశ్వరి, మౌనిక, రోజా, శ్రీవాణి, మంజుల, రాహుల్, శ్రావణ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 7 ప్రభాతవార్త*

ఎన్నికల సమయంలో కెసిఅర్ ప్రభుత్వం ఇచ్చిన పలు హామీలు నేటికి అమలు కాకపోవడం శోచనీయమని ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఎఐఎఫ్‌డిబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సైదమ్మ, ఎఐకెఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్‌నాయక్‌లు అరోపించారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు ప్రజలకు అందుబాటులో లేవని, ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థంల కేటాయించాలని, ఇంటి బంధుపథకం ప్రవేశపెట్టి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని, రైతుల భూములను సరిగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ధరణి లోపాలను




సరి చేసేందుకు డిజిటల్ సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌డివై జిల్లా కార్యదర్శి గోపి, ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశీ, ఎఐఎఫ్‌డిబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కిరణ్, గడ్డి వీరయ్య, అమని సందీప్, నాగమ్మ, లచ్చయ్య, సుకన్య, మౌనిక, సాలమ్మ, గురవయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 7 ప్రభాతవార్త*

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో కలిసి అర్డీఓ కార్యాలయం ఎదుట అందోళణ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తుందన్నారు. మన ఊరు-మనబడి పేరుతో పాఠశాలల అభివృద్ధి చేస్తామన్న ప్రభుత్వం కనీస వసతులు కల్పించడం లేదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక



వసతులు మెరుగుపర్చి కాస్మొటిక్ చార్జీలు పెంచి దుస్తులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, జగన్, వదూద్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టుపై తీర్పుపై హర్షం

*నూతనకల్ 07 ప్రభాతవార్త*



ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం మరియు రెండు సంవత్సరాల జైలు శిక్షపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చిన సందర్భంగా లోక్‌సభలో రాహుల్ గాంధీ సభ్యత్వం పునరుద్దరణ జరిగిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ చేసిన కక్షపూరిత చర్యను ఖండిస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ మళ్లీ పార్టమెంట్ సభ్యత్వం పునరుద్దరించడానికి స్టే ఇవ్వడంతో రాహుల్ గాంధీ నిజాయితీ భారతదేశం మొత్తం తెలిసిందని బిజెపి పార్టీ ఎన్ని కుట్రలు చేసిన చివరకు న్యాయమే గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మద్దిరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవిలమల్లు, గణేష్ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం

*తుంగతుర్తి 07 ప్రభాతవార్త*



కార్మికుల సంక్షేమం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని బిఆర్‌ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు లేబర్ కార్డు కలిగి ఉండి ప్రభుత్వ పథకాలను అందుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు ప్రసూతి సమయంలో రూ.30 వేలు, పెండ్లీ సమయంలో రూ.30 వేలు ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అనంతరం మండలంలో పేద కుటుంబాలకు చెందిన వారు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో ప్రకటించిన ఫలితాల్లో సివిల్ ఎస్‌ఐగా ఎంపికైన మండల కేంద్రానికి చెందిన గట్టు దేవేందర్-హేమలతల కుమార్తె గట్టు శృతిని, వెంపటి గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న-పద్మల కుమార్తె అశ్విలను శాలావాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు రాములుగౌడ్, బిఆర్‌ఎస్‌కెవి మండల అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పౌష్టిక లోపం లేకుండా చూడాలి

*త్రిపురారం,7ఆగష్టు,ప్రభాతవార్త:*

ఎదుగుతున్న పిల్లల్లో మానసిక రుగ్మతలను నివారించి పరిపక్వతతో కూడిన శారీరక మానసిక వికాసానికి పౌష్టికాహారాన్ని అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లల వయస్సు, ఎదుగుదల అందుకు అవసరమైన పౌష్టికాహారం, పౌష్టిక లోప నివారణ తదితర అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 5సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు వైద్య పరీక్షలను నిర్వహించి, ఎత్తు,బరువు చూసుకుని అవసరమైన మందులు అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ తావు నాయక్,అంగన్‌వాడీ సూపర్వైజర్ ఫరీదాబేగం,అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, శైలజ,ఎల్లీశ్వరి,మంగమ్మ, సరిత,పర్వీన్,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అంగనివాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నూతనకల్ 07 ప్రభాతవార్త*

అంగనివాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాలను చిన్నారులు బాలింతలు గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంగనివాడీ కేంద్రంలో నిర్వహించిన



అక్షర అభ్యాసం అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంగనివాడీ కేంద్రం ఆటపాటలతో కూడిన ప్రీ ప్రైమరీ పాఠశాల విధులు నిర్వహిస్తున్నారని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూసర్‌వైజర్ మంజులత, పద్మ, అంగనివాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు మేలు

*నాగారం 07 ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు మేలు అని మండల అంగనివాడీ సూపర్‌వైజర్ అనురాధ అన్నారు. నాగారం మండల బంగ్లా గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగనివాడీ



టీచర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ప్రతి పిహెచ్‌సిలో, ఏఎన్‌సి చెకప్స్ జరుగుతాయని తెలిపారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అంగనివాడీ కేంద్రం నుండి గర్భిణీలకు భోజనం అందించాలని అంగనివాడీ టీచర్స్‌ను ఆదేశించారు. అదేవిధంగా సామ్‌లో ఉన్న పిల్లలకు అంగనివాడీ కేంద్రం నుండి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగనివాడీ టీచర్స్ సుమిత్ర, సుశీల, ఉషదేవి, లక్ష్మి, హరిత, అంగనివాడీ ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.




## లారీ దొంగల అరెస్టు

*కోదాడ రూరల్, అగస్టు 7 ప్రభాతవార్త*



విలాసాలకు అలవాటు పడి డబ్బులు కోసం లారీ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను పట్టణ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన స్థానిక లారీ ఆఫీస్ సమీపంలో నిలిపిన లారీని గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని లారీ యజమాని కుందూరు రవీందర్‌రెడ్డి ఫిర్యాధు చేశారన్నారు. కేసు నమోదు చేసుకున్న పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం డాక్టర్ హెచ్‌ఆర్ టెకో ్న స్కూల్‌కు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో లారీ ఉన్నట్లు సమాచారం అందుకున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ టి. రాము ఐడి పార్టీ సిబ్బంది సతీష్, ఎల్లారెడ్డిలు చోరీకి గురైన లారీని, ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులు దొంతగాని సాయికుమార్, కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల సాయికిరణ్‌లు విలాసాలకు అలవాటు పడి డబ్బుల కోసం లారీ టైర్లు అమ్మి సొమ్ము చేసుకునేందుకు లారీని దొంగిలించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన పట్టణ ఇన్‌స్పెక్టర్ రాము, సిబ్బందిని ఆయన అభినందించారు.

## గర్భిణీలకు అరోగ్య పరీక్షలు

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 7 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అలగడప ప్రాథమిక అరోగ్య కేంద్రంలో సోమవారం మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అధ్వర్యంలో 35మంది గర్భిణీలకు అరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెయినుద్దీన్ అరోగ్య పరీక్షలు నిర్వహించి తల్లిబిడ్డ క్షేమం కోసం పాటించాల్సి న అరోగ్య సూత్రాలతో పాటు అహార నియమాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాధిక, నజీమా, రేవతి, సుశీల, పద్మ, మాధవి, లీల, పిహెచ్ఓ ప్రభాకర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 7 ప్రభాతవార్త*




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో కలిసి అర్డీఓ కార్యాలయం ఎదుట అందోళణ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తుందన్నారు. మన ఊరు-మనబడి పేరుతో పాఠశాలల అభివృద్ధి చేస్తామన్న ప్రభుత్వం కనీస వసతులు కల్పించడం లేదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపర్చి కాస్మొటిక్ చార్జీలు పెంచి దుస్తులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, జగన్, వదూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో టీపీపీఎస్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

ఆలేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:
తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇంతకింది మురహరి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల హక్కుల సాధనకై ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలకు దమాషా ప్రకారం 2 ఎంపీ, 4 ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలి. చేనేత బంధును పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలి. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చింతకింది మురహరి, రాష్ట్ర ఈసీ మెంబర్ జగన్మోహన్, జిల్లా


మహిళా ఉపాధ్యక్షురాలు పాము అనిత, జిల్లా మీడియా ఇంచార్జి చింతకింది వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణ, చిక్క శ్రవణ్‌కుమార్, గుర్రం నరసింహులు, చింతకింది ప్రకాష్, శ్యామల సిద్దులు, గుండు మధు, ఎలగందుల ఋషి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ మండల కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ మండల కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలిలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి పుట్టల మల్లేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ, మండల కమిటీ సమావేశాలు నిర్వహించి కమిటీలు పునరుద్దరించాలని ఆయన అన్నారు. ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ మండల కమిటీ సమావేశానికి అన్ని గ్రామాల్లో నుండి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్, ఎమార్పీఎస్ నాయకులు ఒగ్గు శంకర్, కొండేటి గోపి, ఒగ్గు ప్రవీణ్, శాంసన్, నాగార్జున్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేధించిన పోలీసులు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త



పట్టణ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన బాలుడి హత్యను మెడికల్ రిపోర్టు ఆధారంగా కేసును పోలీసులు ఛేధించారు. వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3కు చెందిన మచ్చ మధు కుమారుడు బ్రైసన్(6) సూర్యాపేట పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నాడు. మచ్చ మధు 2015లో కులాంతర వివాహం చేసుకోగా కొద్ది కాలం తరువాత ఆయన భార్య మధు, కుమారుడు బ్రైసన్‌ను వదిలేసి మరో వివాహం చేసుకుంది. మధు ఒక సంవత్సరం క్రితం వాణి అనే యువతితో వరపూజ చేసుకుని ఆమెతో సహజీవనం చేస్తున్నాడని ముగ్గురూ కలిసి ఇందిరమ్మ - 3 కాలనీలోనే నివాసం ఉంటున్నారని పట్టణ పోలీసులు తెలిపారు. మధు కుమారుడు బ్రైసన్‌ను ప్రేమగా చూసుకోవడం, తనను నిర్లక్ష్యం చేయడాన్ని గమనించిన వాణి తన సంసార జీవితంలో అడ్డ వస్తున్నాడని ఎలాగైనా బ్రైసన్‌ను అడ్డు తొలగించుకోవాలని మంచం మీద నిద్రపోతున్న బ్రైసన్‌ను బలంగా రెండు చేతులతో గొంతు నులిమి చంపి అనారోగ్యంతో మరణించాడని నమ్మించబోయిందన్నారు. బ్రైసన్ నాయనమ్మ ఇచ్చిన ఫిర్యాధు ఆధారంగా కేసును ఛేధించినట్లు తెలిపారు.

## చేనేత కార్మికులను సన్మానించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గ్రామంలో కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న పలువురు చేనేత కార్మికులను స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం బతుకమ్మ చీరలను స్థానికత ఆధారంగా ఎక్కడి చేనేత కార్మికులకు అక్కడ బతుకమ్మ చీరల పని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా స్థానికంగా నిర్మిస్తున్న నూతన పద్మశాలి భవనంను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు నోముల యాదగిరి, జిల్లా కార్యదర్శి సుల్తాన్ పురుషోత్తం, నాయకులు రచ్చ గోవర్ధన్, వంగ శ్రీనివాస్, పెంట శంకరయ్య, ఎలగందుల మల్లయ్య, శ్రీను, దేవదాస్, రచ్చ రమేష్, గుర్రం నర్సింహా, వంగరి బుచ్చిరాములు, అంబటి రాజు, బీర్ల శ్రీను, సుల్తాన్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సెంటర్‌లో ప్రజాయుద్ధ నౌక గద్దర్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, వారికి ప్రజా ఉద్యమాలతో వీడదీయరాన్ని విప్లవ స్నేహం ఉందని వివిధ పార్టీల నాయకులు అన్నారు. గద్దర్ స్థానిక భువనగిరిలో కెనరా బ్యాంకులో క్లర్కుగా ఉద్యోగం చేస్తున్నప్పటి నుండి ఇప్పటివరకు ఈ ప్రాంత ప్రజలతో, ప్రజాసంఘాలతో, నాయకులతో అవినాభావ సంబంధాలు ఉండేవని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. టిపిసిసి డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. ఉన్న చదువులు చదివిన సామాజిక మార్పు కోసం సమసమాజ అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజల గొంతుకై వారి అభివృద్ధికై జీవితాంతం పాటుపడ్డ ప్రజా విప్లవ గాయకుడు గద్దర్ అమరుడని అన్నారు. ట్రిబుల్ ఆర్ బాధిత రైతుల పక్షాన జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మద్దతు ఇచ్చి రైతులకు భరోసా కల్పించిన ప్రజా నాయకుడు గద్దర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సిపిఎం పార్టీ సిఐటి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, జర్నలిస్ట్ ఫోరం నాయకులు సుసనం నరసింహ, దేవరకొండ నరసింహాచారి, మాటూరి బాలరాజు, స్టాలిన్, సల్లావుద్దీన్, పల్లెర్ల యాదగిరి, రవీందర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

అడ్డగూడూరు 07 ప్రభాతవార్త

అడ్డగూడూరు మండల తహసీల్దార్‌గా ఆమనగంటి శేష గిరిరావు ఇటీవల నూతన ఉద్యోగ బా ధ్యతలు చేప ట్టారు. ఆయనను వివిధ గ్రామాల రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మ ర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గంగేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఐఎంజి అధ్యక్షుడు సైదయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణ, నర్సి రెడ్డి, అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.



## బీజేపీ సీనియర్ నాయకులు సిద్ది లింగం అకాల మరణం చెందడం పార్టీకి తీరనిలోటు

ఆలేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆలేరుకు చెందిన సీనియర్ నాయకులు కావటి సిద్ది లింగం అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ది లింగం జన సంఘం నుండి నేటి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి కుటుంబ పరిస్థితులను కూడా లెక్కచేయకుండా పార్టీ కోసం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఆలేరులో ఎన్నో సేవలు చేసి ఈరోజు మా నుండి దూరమైనందుకు చాలా బాధకరమైన విషయం అన్నారు. పాల్గొన్న నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, ఉట్కూరి అశోక్‌గౌడ్, చిరిగే శ్రీనివాస్, కమిటీకారి కృష్ణ, జంపాల శ్రీను, పులివలుపుల మహేష్, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య, కాయితి బాల్‌రెడ్డి, దయ్యాల కుమారస్వామి, బడుగు జాంగీర్, కల్లెం శ్రీను, దయ్యాల సంపత్, ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు కోరారు.

## లారీ - ద్విచక్రవాహనం ఢీ

వలిగొండ, ప్రభాతవార్త :

లారీ, ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలో మూసి బ్రిడ్జి సమీపంలో చోటు చేసుకుంది. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా నేలపాడు గ్రామానికి చెందిన కంచెర్ల అంజయ్య (58)బతుకు దెరువు నిమిత్తం వలిగొండలో నివాసం ఉంటూ నాగారం గ్రామశివారులో నిర్మిస్తున్న వృద్ధాప్య ఆశ్రమంలో తాపిమేస్త్రీగా చేని చేస్తున్నాడు. రోజువారీ మాదిరిగా పనికి తన బైక్‌పై వెళ్తుండగా మూసి బ్రిడ్జి దాటిన తరువాత ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా స్థానిక రేణుకాదేవి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. ఢీ కొట్టిన లారీ ఆర్‌జే11జీబీ 1702ని అదుపులోకి తీసుకుని మృతుని కుమారుడు కంచర్ల బ్రహ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

తుంగతుర్తి 07 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలోని బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారులు గద్దర్ మరణం పట్ల సంతాపం తెలిపి సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యమంలో తన గళంతో ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రమౌళి, ప్రతాప్, పూల్‌సింగ్, నాగరాజు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డా.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. .. పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు



డా.జనార్దన్, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వీ.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎం.డీ.శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాల మిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు, పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజులు అన్నారు. సోమవారం సంక్షేమ హాస్టల్ సంరక్షణకై ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర తుర్కపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వ విద్య అంగట్లో సరుకుగా మారిందని, తెలంగాన ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలా దురదృష్టకరమని, స్థానిక ఎమ్మెల్యే మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో విద్యార్థులు చదువు కోసం మోడల్ స్కూల్ లేదా గజ్వేల్, భువనగిరి వెళ్ళి చదువుకోవాల్సి వస్తుందని, చాలా దూరం ప్రయాణిస్తున్నారని, ఆటోలో కూడా ప్రమాదం



అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు దేవకొండ రాజు, ఎస్ఎఫ్ఐ సైకిల్‌యాత్ర బృందం సభ్యులు లావుడియా రాజు, చింతల శివ, కాసుల నరేష్, వేముల నాగరాజు, మేకల జలంధర్, ఒగ్గు ఉదయ్, రామోజీ రమణ, కంబాల సాయి, పిట్టల ఉదయ్, నాగారం శివ, పేరిక రాజేష్, ఆకాష్, వేములకొండ వంశీ, కుతాడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సోమవారం తుర్కపల్లి ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు కోకొండ లక్ష్మీనారాయణగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాతయ్య, తుర్కపల్లి మండల కారోబార్‌ల సంఘం అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షుడు ఎన్నికల స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి కాశిబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి బూసి శేఖర్, కోశాధికారి



తోటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండపాక భువనేశ్వరి, పలుగుల ప్రశాంతి, భూక్యా బాలాజీ, మల్లేష్, ఎడ్ల ఆదిరెడ్డి, నల్ల కరుణాకర్, ధరావత్ ధన్సింగ్, భూక్యగణేష్, మునిగ పరుశురాం, బొల్ల ఎల్లమ్మ, వేముల రేణుక, కోట పుష్ప, పోతరాజు కిష్టయ్య, నల్ల సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం అదరను కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు 8వ రోజు సమ్మె నిర్వహించగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్మికులకు రూ.3వేల గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. పెండింగ్ బిల్లులు అతి త్వరలో విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారని తెలిపారు. సమ్మె విరమించి నేటికి 20 రోజులు గడుస్తున్నా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం విచారకమని ఆయన అన్నారు. పేద విద్యార్థులకు కడుపు



నిండా తిండి పెట్టే పేద బలహీన వర్గాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులకు 10 నెలల బకాయిలు పెండింగ్‌లో పెట్టిన కేసీఆర్ ఆయన మాత్రం ప్రతి నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి జీవితాన్ని ఇతర ఖర్చులను తీసుకుంటాడని పేదలకు ఒక న్యాయం .. ముఖ్యమంత్రికి ఒక న్యాయమా అన్ని ప్రశ్నించారు. కార్మికుల ఖాతాల్లో 10 నెలల పెండింగ్ బకాయి బిల్లులు వెంటనే జమా చేయాలని, పాత వారినే యథావిధిగా కొనసాగించాలని, రాగి జావా వడిస్తున్న కార్మికులకు అదనంగా డబ్బులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా కవి గద్దర్‌కు ఘన నివాళి

**మోటకొండూరు ప్రభాతవార్త:**

ప్రజా కవి, తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ మృతి రాష్ట్రానికి తీరనిలోటని కురుమ సంఘం అధ్యక్షులు బాల్దా సిద్దులు అన్నారు. కురుమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ సత్తయ్య, నర్సయ్య, రేగు శ్రీశైలం, నకిర్త భీమర్జున్, భూమండ్ల వెంకటేష్, బాల్దా నాగ మల్లేష్, మల్గా అశోక్, ఏగు నాగరాజు, జూకంటి మధు, రేగు ఉప్పలయ్య, నారి మనోజ్, బుగ్గ శ్రీధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ పెద్దపీట

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని వెస్ ఎంపీపీ ల్లందుల మల్లేష్‌గౌడ్ అన్నారు. మోటకొండూర్ మండల పరిధిలోని మాటూరు గ్రామపంచాయతీలోని మధిర గ్రామాలు అయినా చాకంపల్లె, పెద్దభావి గ్రామాలను కలిసి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి స్వప్న, స్కైలాబ్ రెడ్డి, వాకిటి జగదీశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, మాధవరెడ్డి, యంపల్ల నర్సి రెడ్డి, బొక్క నాగిరెడ్డి, బండ మల్లేష్, ఆకుల స్వామిగౌడ్, ఏర్పుల మహేష్, పేరబోయిన రమేష్, జల్లరు నర్సయ్య, దాడిగా రాములు, అంబాలా హరీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి




# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్దర్‌కు ఘననివాళులు


**భువనగిరి, ప్రభాతవార్త :**



ప్రజా యుద్ధనౌక గద్దర్ అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బార్ అసోసియేషన్ ప్రాంగణంలో సభ్యులంతా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన గుమ్మడి విట్టల్‌రావు అలియాస్ గద్దర్‌కు భువనగిరి ప్రజలతో ఉన్న పరిచయాలను వారు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ పాడిన గలంతోనే తెలంగాణ ప్రజల్లో మొత్తం కూడా ఉద్యమం రేకెత్తించాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గద్దర్ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గజ్జల రవీందర్‌రెడ్డి, కేశవరెడ్డి, నర్సింహ్మయాదవ్, నర్సి రెడ్డి, గాదపాక శంకర్, ఏర్పుల శ్రీనివాస్, నుదగాని శంకర్‌గౌడ్, కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో సోమవారం బొమ్మలరామారం మండలం యావపూర్ తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 150 మంది బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దిరావత్ శ్రీనునాయక్, సర్పంచ్ మదిగే నర్సింలు, ఎంపీటీసీ మదోతు సూర్యనాయర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మదోతు శంకర్, మాజీ ఎంపీటీసీ ధిరావత్ నరసింహనాయక్, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగానే ఉంది

**వలిగొండ, ప్రభాతవార్త :**

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగానే ఉందని, రాబోయే ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆరూరు గ్రామంలో



ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నియోజకవర్గం సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ .. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయం అని అన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుర్ర నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పోత్నక్ ప్రమోద్‌కుమార్, కసుబ శ్రీనివాసరావు, బడుగు సత్యనారాయణ, తుమ్మల యుగంధర్‌రెడ్డి, గుండు ధానయ్య, బద్దం సంజీవరెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, సామ రాంరెడ్డి, బెలిదే శ్రీనివాస్, వాకిటి అనంతరెడ్డి, ఆరూరి నరసింహ, వనగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత కళాకారుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి చేనేత కళాకారులు, సామాజిక ఉద్యమ నాయకులు, మండల, జిల్లాస్థాయి పద్మశాలి సంఘ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ఆవిర్భావం గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు రూపొందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు అంత్యోదయ కార్డులు, చేనేత భీమా వయసు 75 సంవత్సరాల పెంపు, ఆరోగ్య భద్రత కార్డులు, వర్క్ షెడ్స్, చేనేత వస్త్రాలపై ఎటువంటి జిఎస్టీ లేకుండా అమలు, నూలు అద్దకం రసాయనాలు ధరల తగ్గింపు, మగ్గాల ఆధునీకరణ, యార్న్ కొనుగోలు కొరకు పెట్టుబడి సాయం, చేనేత సంఘాల



వద్ద పేరుకుపోయిన వస్త్రాల కొనుగోలు వంటి కనీస న్యాయమైన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, చింతకింది సోమనారాయణ, దుస్సా రాంమూర్తి ప్రసంగించారు. అనంతరం ఎంతో కాలంగా చేనేత ముగ్గంపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సంపద కొల్లగొట్టే వాళ్లను నిలదీస్తాం

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గంలోని సహజ సంపదను కొల్లగొట్టే వాళ్లు ఎంతటి వారైనా వారిని నిలదీస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషపంగు భాస్కర్ అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా తిరుమలగిరి పాత గ్రామం నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలాంటి యుద్దంలోనైన నిలబడడానికి భయపడకుండా ముందు ఉంటానని ఆయన అన్నారు. నాకు అధిష్టానం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇచ్చినట్లయితే అందరిని కలుపుకోని పోటీలో నిలుస్తానని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటానని గత 30 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు తెలిసిన



వ్యక్తిగా మీ ముందుకు వచ్చానని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన తుంగతుర్తి నియోజకవర్గంలో గెలుపు కాంగ్రెస్‌దేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందుగా ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పత్తెపురం విజయ్, లింగయ్య, సుధాకర్, తిరుపతి, కృష్ణ, సజ్జన్, భాస్కర్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలపై అవగాహన సదస్సు

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులకు సోమవారం షీ టీమ్‌తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ షీ టీం మహిళల భద్రత, రక్షణ 100 డయల్ సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్ సైబర్ నేరాలు భరోసా సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సెల్‌ఫోన్ల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. షీ టీం సైబర్ నేరాలతో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసైతే జరిగే అనర్థాల గురించి ఆటపాటల ద్వారా పోలీస్ కళా బృందంచే




విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, భరోసా సెంటర్ నుంచి కిరణ్మయి, మౌనిక, కళాశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు., హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుళ్లు సైదులు, శ్రీనివాస్, ప్రసాద్, కళాబృందం ఇన్‌చార్జి మల్లయ్య, గోపయ్య, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వంటవార్పు

*జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త*



తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ అర్వపల్లిలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వంటవార్పు చేసి తమ నిరసన తెలిపారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్, శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

*జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త*

ఆగస్టు చివరి వారంలో జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమన్న మాదిగ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పర్సాయపల్లిలో మాదిగ ఉద్యోగుల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికైన ఈ పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అమలుపరిచి మాదిగల చిరకాల వాంఛ తీర్చాలన్నారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఓటమి తప్పదపి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు పంది యాదగిరి, పంది నర్సయ్య, ముత్తయ్య, ఎర్ర నర్సయ్య, ఎల్లయ్య, చిన్న చంద్రు, అర్జున్, ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశు వైద్యాధికారికి వినతి

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*



జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్యాధికారి ఏడికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గొల్లకురుమలు రెండో విడత గొర్ల కోసం డిడిలు తీసి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఇవ్వకపోవడం శోచనీయమని డీడీలు తీసిన వారికి రెండో విడత తప్పకుండా ఇస్తామని ప్రభుత్వ అధికారులతో ప్రకటనతో నిరుపేదలైన గొల్లకురుమలు వడ్డీకి తెచ్చి ఒంటిపై పుస్తెల తాడు అమ్మి డీడీలు తీసారని మిత్తిలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో కూరుకపోతున్న గొల్లకురుమలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోని 18 సంవత్సరాలు నిండిన వారికి 5 లక్షల రూపాయలు వారి అకౌంట్‌లో వేయాలని యాదవ విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా యాదవులు ఈ మధ్య కాలంలో పిడుగుపాటకు గురై చనిపోయిన యాదవులందరికి 10 లక్షల ఎక్స్‌గ్రేసియా మరియు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ నెలకు 5 వేలతో పాటు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, శ్రీను, గోపన్న, రవి, లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి




## శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో లేగ దూడల పంపిణీ

*తిరుమలగిరి 07 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో పది మంది రైతులకు శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో సోమవారం లేగ దూడలను పంపిణీ చేశారు. తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తెలంగాణలో వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ గోమయంతో తయారు చేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజలు అనేక పండ్ల మొక్కలు జామ వాతావరణం కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్‌లో తయారు చేయడం జరిగింది. ప్రజలందరు సోదరీమణులందరు ఈ రాఖీలు వాడి పర్యావరణం రక్షించే విధానంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవిందర్, వార్డు మెంబర్ రమేష్, భాస్కర్, బుజ్జా, గ్రామ ప్రజలు, రైతులు, గోశాల నిర్వాహకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఊట్కూరు వాసి ఎంపిక

*శాలిగౌరారం 07 ప్రభాతవార్త*

మండలంలోని ఊట్కూరు గ్రామాని కి చెందిన గోగుల శిరీష ఎస్ఐ (సివిల్)గా ఎంపికైంది. మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన పూలమ్మ-నరసింహ దంపతుల రెండో సంతానమైన శిరీష తెలంగాణ ప్రభుత్వం గత యేడాది జూన్‌లో ఎస్ఐ నోటీఫికేషన్ రావడంతో దరఖాస్తు చేసింది. కష్టపడి చదివి ఈవెంట్స్‌లో రన్నింగ్, షాట్‌ఫుట్, లాంగ్ జంప్ చేస్తూ కష్టపడింది. ఏప్రిల్ 8న మెయిన్స్ పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించింది. నిన్న తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాలలో శిరీష ఎస్ఐ (సివిల్) ఉద్యోగానికి ఎంపికైంది.



మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో 2015-16లో ఎస్ఎస్‌సి పూర్తి చేసుకున్న మా పాఠశాల పూర్వ విద్యార్థిని గోగుల శిరీష సబ్ ఇన్స్‌ఫెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఎంపికైనచ సందర్బంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

*శాలిగౌరారం 07 ప్రభాతవార్త*

తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాల్‌సింగ్‌ను సోమవారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దునుక వెంకన్న,



చామల మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకట్రామశర్మ, శ్రీనివాస్, డి.శ్రీనివాస్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, జి.శ్రీనివాసులు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం

*శాలిగౌరారం 07 ప్రభాతవార్త*



తల్లిపాలు అమృతం లాంటివని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భవాని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామంలోని అంగనివాడీ సెంటర్‌లో గర్భిణీ, బాలింతల గృహ సందర్శన చేసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడీ టీచర్ ఉమామహేశ్వరి, ఆశా వర్కర్ శంకరమ్మ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త*

జాతీయ చేనేత దినోత్సవం నేరేడుచర్లలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ మాట్లాడుతూ దేశ చరి త్రలోనే కే ంద్రంచేనేతపై జీఎస్టీ విధించి చేనేత కార్మికుల నడ్డి విరిచిందని, కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు చేనేతశాఖకుకేటాయించి చేనేత కార్మికుల ఆకలి చావులకు కారణమైంది కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం రూ.1200కోట్లను చేనేతకు కేటాయించి వివిద పథకాలు తెచ్చి చేనేత కార్మికులను ఆదుకుంటుందన్నారు. అనంతరం ఎండిఓ బి.శంకరయ్య, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పున్న నాగినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి ముశం నర్సింహ, పద్మశాలీ సంఘ మండల



అధ్యక్షుడు పుల్లారావు, చెరుకుపల్లి నర్సింహ, మాజీ అధ్యక్షులు నక్క రామచంద్రయ్య, బాలన సైదులు, ఉపాధ్యక్షులు నక్క గిరి, రావిరాల యుగేందర్, ఎర్రమాదచంద్రమౌళి, నక్క శ్రీనివాస్, కొంగరి శ్రీనివాస్, చిలువేరు సోమశేఖర్, రెబ్బ సత్యనారాయణ, ఎర్రమాద శేఖర్, చిట్టిపోలు ఉపేందర్, చిలువేరు ఉపేందర్, రావిరాల రమేష్, చిట్టిపోలు చిన్న శ్రీను, విప్ప నాగరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు సోమవారం 33వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో వారు రాస్తారోకో నిర్వహించి కార్మిక చట్టాలు, సంక్షేమంపై కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులను నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు అస్సానిమియా, వెంకటరెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,నవీన్, రామయ్య, కాటయ్య, రవి,రామారావు, శ్రీనివాసరెడ్డి, శాంతయ్య, నాగేశ్వరరావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఎస్ఐలుగా సత్తా చాటిన వ్యవసాయ కుటుంబాల యువకులు

*చింతలపాలెం ఆగస్ట్ 7 ప్రభాతవార్త*





సివిల్ ఎస్ఐ ఫలితాలలో మండలకేంద్రానికి చెందిన గంగిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, యర్రకుంటతండాకు చెందిన వాంకుడోతు నాగేశ్వరరావు అనే ఇరువురు యువకులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం వెల ్లడించిన ఫలితాల్లో సివిల్ ఎస్ఐలుగా ఎంపికయా ్యరు. ఇరువురు కుటుంబాల వారు వ్యవసాయం జీవనంగా కొనసాగిస్తు వారి పిల్లలను చదివించారు. ఇరువురు యువకులు ఎస్ఐలుగా ఎంపికై తల్లిదండ్రుల కలలను సాకారం చేశారు. దీంతో వారి కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఎంపికైన ఇరువురు యువకులకు వారి గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు. మా తల్లిదండ్రులు చదివించుటకుచాలా కష్టపడ్డారని తెలిపారు. మా తల్లిదం డ్రుల కలను సాకారం చేసిందుకు చాలా గర్వంగా ఉందని తెలుపుతు హర్షం వ్యక్తం చేశారు.

## తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు శ్రేయస్కరం

*చింతలపాలెం ఆగస్ట్ 7 ప్రభాతవార్త*

తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు శ్రేయస్కరం అని గ్రామ సర్పంచ్ పెరుగు పదా ్మవతి అన్నారు. సోమవారం మండలపరిదిలోని గుడిమలా ్కపురం గ్రామంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ శాంతి ర్యాలీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో స్కూల్‌హెచ్ఎం రామలింగేశ్వరి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, శ్రీలత, ఆశావర్కర్ లక్ష్మిభాయి, గర్భిణీలు, బాలింతలుపాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*చింతలపాలెం ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ అన్నపురెడ్డి పద్మావతి అన్నారు. సోమవారం మండలపరిదిలోని దొండపాడు గ్రామంలో సిడిపి(ఎమ్మెల్యే) నిధుల నుండి మంజూరైన రూ.10లక్షలు నిధులతో ఈద్-ఖానా నిర్మాణ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మతాలకతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు వెంకట రంగారెడ్డి, శ్రీను, నర్సింహారావు, కోటిరెడ్డి,వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు రంజాన్, షేక్ బడేసాబ్, అల్లాభక్షు, హుస్సేన్, ఇమాంసాబ్,షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

*మఠంపల్లి ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



ప్రజా గాయకుడు గద్దర్‌కు మండలకేంద్రంలో సిపిఎం, పిడిఎస్‌యు, టిజెఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొత్తులువెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జన నాట్యమండలి ఆవిర్భావం నుంచి పీపుల్స్‌వార్ పార్టీ అజ్ఞాత జీవితం తర్వాత జన జీవితంలోకి అడుగుపెట్టిన తర్వాత బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేక కమిటిలో క్రియాశీలకంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఉద్యమం వైపు నడిపేందుకు తెలంగాణ ప్రజాఫ్రంట్ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉగ్రూతలూగించాడని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర ఎనలేనిదని ఆయన సేవలను కొనియాడారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినితెలియజేస్తూ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, తెలంగాణ జనసమితి మండల అద్యక్షుడు ఎస్.భిక్షంనాయక్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి మాలోతు చందర్‌రావు, త్రివేణి, సుజాత, శైలజ, హైమావతి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో వామపక్ష ప్రజాసంఘం, సిపిఐ, ఎంఎల్ ప్రజాపంథా, పిఓడబ్లు ఆధ్వర్యంలో వేరువేరుగా సోమవారం స్థానిక ప్రధాన కూడలి వద్ద ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు, బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, సిపిఎం పట్టణ కమిటి కార్యదర్శికొదమగండ్ల నగేష్, బహుజన్ సమాజ్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, బియస్పీ మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, చిలకరాజు శ్రీను, లక్ష్మి, రావుల సత్యం, లక్ష్మి, స్వప్న, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్,శ్రీను, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి



*మేళ్ళచెరువు ఆగస్ట్ 7 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన చేనేత దినోత్సవం కార్యక్రమాల సభలో సంఘ అధ్యక్షులు జల్లా స్వాములయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షే పథకాలలో బిసిబంధు, గృహలక్ష్మి, వివిధ పథకాలలో పద్మశాలీలకు అధిక ప్రాధాన్యత ఇవా ్వలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. భద్రావతి సమేత భావరుషి స్వామివారికి చేనేత మగ్గాలకు పూలను అలంకరించి నమస్కరించారు. భావరుషి స్వామివారికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భావరుషి స్వామివారి ఆలయ చైర్మన్ సామినేటి రంగారావు, సంఘబాధ్యులు తుమ్మశంకరయ్య, అనుమల రామారావు, దామెర్ల కోటేశ్వరరావు, మిట్టపోలు సాయికుమార్, గుంటి ప్రసాద్, జల్లానారాయణ, చిట్టిప్రోలు సత్యం, వనం రామారావు, మామిడి కొండలు, చీదిరాల యలమంద, సంగెపు రామకృష్ణతోపాటు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గామ పంచాయితీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

*మేళ్ళచెరువు ఆగస్ట్ 7 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం 33వరోజు నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లాబాధ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందిని రెగ్యులర్‌చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమె ్మ శిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం,చినపంగు కోటయ ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, భూక్య సైదా, చలమంచి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, కాశయ్య, ఉపేందర్, కిరణ్, నాగరాజు, నవీన్, సైదాచారి, భూలక్ష్మి, మరియమ ్మ, వనిత, రాణి,జ్యోతి, సీతమ్మ, కుమారి, అప్ప మ్మతోపాటు అన్ని గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్..



- నేడు సమాచార హక్కు పరిరక్షణ సమితి నేషనల్ చైర్మన్
- విద్యార్థుల కోరిక మేరకు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర
- సమాజానికి కృషి చేస్తున్నందుకు ప్రభుత్వం మూడు అవార్డులు ప్రదానం







నల్లగొండటౌన్ ప్రభాతవార్త

ఒక ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాలగా పని చేస్తూ తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థుల కోరికమేరకు తన వృత్తికి రాజీనామా చేసి ఓయు జెఏసి కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేసి సమాచార హక్కు పరిరక్షణ సమితి స్థాపించి నేడు నేషనల్ స్థాయికి ఎదిగిన డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఎం.టెక్ పిహెచ్‌డి. నల్లగొండజిల్లాకేంద్రంలో నివాసం ఉంటున్నాడు. ఆయన స్వగ్రామం చండూర్ మండలం కస్తాల గ్రామం. 2006, 2009సంవత్సరంలో ఇక ప్రైవేట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలోనాడు జరుగుతున్న తెలంగాణ ఉద్యమంకోసం విద్యార్థుల కోరకపై ఆయన వృత్తికి రాజీనామాచేసి 2009లో ఓయుజెఏసి కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టారు. విద్యార్థులతో మమేకమై ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ముందుకు నడిచారు. అదేవిధంగా తెలంగాణ రైల్‌రోకో, సకల జనులసమ్మె, తెలంగాణ ఐక్యవేదిక, మిలియన్ మార్చ్, సడక్ బంద్, తెలంగాణ విద్యావంతుల వేదికలో వివిధ ప్రముఖులతో మమేకమై ఉద్యమం తీవ్రరూపం దాల్చడంలోప్రముఖ పాత్ర పోషించారు. 2009లో ఆర్టీఐ ఆక్ట్(సమాచార హక్కు పరిరక్షణ సమితి రిజి స్ట్రేషన్ నెంబర్ 100/2016) సంస్థను ప్రారంభించి ఆర్టీఐ ఆక్ట్ (ఎస్‌ఎచ్‌పిఎస్) జిల్లా వ్యవస్థాపక అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మండలం,గ్రామాలలో నివసించే ప్రజలకు, కొందరు నిరక్షరాస్యులకు ఆర్టీఐ ఆక్ట్(ఎస్‌ఎచ్‌పిఎస్) ద్వారా కలిగే ప్రయోజనాలనుపెద్ద ఎత్తున అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ ప్రజల్లో చైతన్యం వచ్చేలా చేశాడు. ఈ విధంగా పెద్ద ఎత్తు న పలు స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు నిర్వహించడం వలన 2016వ సంవత్సరంలో ఆ కమిటి సభ్యులు ఆర్టీఐ ఆక్ట్ (ఎస్‌ఎచ్‌పిఎస్) స్టేట్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎను న్నుకున్నారు. ఆ సమయంనుంచి సంస్థను వివిధ జిల్లాలలోకార్యాలయాలు, కమిటీలు ఏర్పాటు చేస్తూ 2016లో తెలంగాణ వికాస సమితిలో సభ్యునిగా కొనసాగుతూ త ౕ ద ా ్వ ం ా ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకువివరించారు. జనవరి 2019న ఆయనకు రాష్ట్ర నాయకత్వం నేషనల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానం చేసింది. ఆనాటి నుంచి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలనుదేశ వ్యాప్తంగా అమలు చేయాలని నేను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, హైద్రాబాద్‌లోని ధర్నాచౌక్ కూడా నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, ప్రముఖులు, విద్యావేత్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వ నాయకులు పలువురు మంత్రులు సంఘీభావం తెలిపారు. ఆర్టీఐ ఆక్ట్(ఎస్‌ఎచ్‌పిఎస్)ఏర్పాటు ద్వారా వివిధ ఐఏఎస్, ఐపిఎస్‌అండ్ జ్యుడిషియల్ ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆర్టీఐ ఆక్ట్(ఎస్‌ఎచ్‌పిఎస్)తో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వారి సహాయ సహకారాలతో వారంలో వారి వెసులుబాటును చూసుకొని ఒకరోజు వివిధ విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు సమాజంలో ఈ రోజుల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల జరుగుతున్న లాభనష్టాలను గురించి, నిరక్షరాస్యత వలన కలిగే ఇబ్బందులగురించి, వ్యసనాలకు బానిస కావడం వలన జరిగే ప్రమాదాల గురించి, దేశంలో పెరుగుతున్న వృద్ధాశ్రమాలకు గల కారణాలు గురించి తెలియజేయడం, పూర్వీకులు, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, మహనీయుల గొప్పతనం గురించి, వారి వర్థంతి, జయంతులను పురస్కరించుకొనే సందర్భంగా విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించడంఆయన గొప్పతనం. జీవిత చరిత్రను వారికి తెలిసేలా చేస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగాజీవించి వారి తల్లిదం డ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చే విధంగా ఉండేలా వివిధ ప్రముఖులతో సమావేశాలు ఏర్పరుస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించడం, ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వైదిక్ యోగ్‌పీఠ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహిస్తూ యోగా ద్వారా కలిగే సత్‌ప్రయోజనాలు తెలుసుకునేలా వివరిస్తున్నారు. జలసాధన సమితి ఆధ్వర్యంలో గల్లీ నుంచి ఢిల్లీవరకు వినిపించే విధంగా ఉద్యమిస్తుజిల్లాలోని ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించడానికి జలసాధన సమితిలో దుశ్చర్ల సత్యనారాయణతోపాటు ముఖ్య కార్యనిర్వహణ వ్యక్తిగా ఉండి ఫ్లోరైడ్ సమస్యను నిర్మూలించే విధంగా ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తూ అట్టి సమస్యను ప్రభుత్వ సహాయ సహకారంతో నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషించి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడంలో తనవంతు కృషి చేశాడు. ఎలక్షన్ వాచ్ కమిటి కన్వీనర్‌గా ఉండి ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ మద్యం, డబ్బు, ఇతర వస్తువులను ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశాడు. గ్రామాలలో మహిళ సాదికారిత ద్వారా మహిళలపై జరిగే సామూహిక అత్యాచారాలు,వరకట్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాలు ఏవిధంగా తిప్పికొట్టాలో అనే విషయాలను తెలియజేస్తూవారికి నేటి ప్రభుత్వం ఇచ్చే పలు పథకాల గురించి, రాయితీల గురించి అవగాహన కల్పిస్తూ వారికి చట్టసభల్లోకలిగి ఉన్న రిజర్వేషన్ల గురించి క్లుప్తంగా ప్రచారం నిర్వహించాడు. లయన్స్‌క్లబ్, ఫ్రెండ్స్ క్లబ్ అనే స్థానిక ఎన్‌జికళాశాల విద్యార్థుల ఆర్గనైజేషన్‌కు అడ్వైజర్‌గా ఉంటూ కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికినిత్యావసర వస్తువులను, మందులను అందజేశాడు. అదేవిధంగా అమ్మ నాన్న వృద్ధాశ్రమంకు అడ్వైజర్‌గా ఉంటూఅందులో ఉండే వృద్ధులకు చేయూతనిస్తూ వారిని నిత్యం అందుబాటులో ఉంటూ వారికి కావలసిన నిత్యవసర వస్తువులను సమకూరుస్తూ అన్నపూర్ణ సేవాసమితి ద్వారా ముందుంటున్నాడు. యువ సంఘర్షణ సమితి అనే స్వచ్ఛంద సంస్థకు అడ్వైజర్‌గా ఉంటూ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న మద్యపానం, మాదక ద్రవ్యాలు, చెడువ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండేలా విద్యార్థి దశలో జీవితంలో వచ్చే సమస్యలను తెలియజేస్తూ జీవితంపై వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థికి ఉన్నతమైన స్థితిలో ఉండేలా సహాయ సహకారాలు అందించాడు. సమాజం కోసం కృషితో నిర్వహిస్తున్న బాధ్యతలను గుర్తించి ప్రభుత్వం ఆయనకుడాక్టర్. బిఆర్.అంబేద్కర్ సేవారత్న అవార్డు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం, బెస్ట్ నేషనల్ ఇండియన్ (ఆర్‌టిఐ) యాక్టివిస్ట్ అవార్డులు అందించినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని

బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త



నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకుండా శాసన సభలో తీర్మాణం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సంరక్షణకు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జరిగే సమరభేరి సైకిల్ యాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం బీబీనగర్ మండల కేంర్దంలోనికి చేరుకుంది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ 9 ఏళ్ల పాలనలో తెలంగాన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర విభజన హామీలు భాగంగా గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు కాలేదన్నారు. సైకిల్ యాత్రకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ యాత్రకు మద్దతు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూనత విద్యా విధానాన్ని ప్రజలు, విద్యార్థులు వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో లోకదాసు పవన్, చింతల శివ, కందుల నాగరాజు, లావుడియా రాజు, వేముల నాగరాజు, మేకల జలందర్, రామోజీ రమణ, బుగ్గ ఉదయ్, పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయి, పెరిక రాజేష్, వంశీ, రాకేష్, కూతాడి నరేష్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాస్తారోకో

బీబీనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 60ని పకడ్బందీగా అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులు జాతీయ రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 33 రోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాశం బాలయ్య, సిల్వేరు రమేష్, మంద కిరణ్‌కుమార్, భూమనోళ్ల పోచయ్య, ఉట్ల లింగమ్మ, కొమ్ము నర్సింహా, భూపాల్, రాణి, మార్కండేయ్య, నవనీత, హాసం, సుజాత, మల్లేశం, వెంకన్న, హేమలత, గోవింద్, శంకరమ్మ తదితరులున్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో

పెద్దవూర, ఆగస్టు 7 ప్రభాతవార్త:



పెద్దవూరం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై గ్రామపంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించగా అఖిలపక్ష పార్టీల నాయకులు మద్దతు పలికి మాట్లాడుతూ గత 33 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలి. పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను ఆర్‌ఎస్ 19వేలు వేతనంగా చెల్లించాలి. ఆలోపు జీవోనెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 పంపు ఆపరేటర్, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కరోబార్, బిల్ కలెక్టర్లు 19,500 నిర్ణయించాలి. కరోబార్, బిల్‌కలెక్టర్‌ను సహాయక కార్యదర్శిగా నియమించాలి. జీవోనెంబర్ 51ని సవరించాలని. మల్టీపర్పస్ వర్కర్ విధానానికి, పిఎఫ్, ఈఎస్‌ఐ, ప్రమాదబీమా ఇవ్వాలి. విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారానికి ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆడెపు నాగార్జున, మండల అధ్యక్షులు మల్లెపల్లి నరేందర , బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఆదిముళ్ల వెంకన్న, నియోజకవర్గ నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు, కుక్కమూడి ముత్యాలు, కెవిపిఎస్ నాయకులు దొరపెల్లి మల్లయ్య, బిజెపి మండలాధ్యక్షులు ఏరుకొండ నరసింహ్మా, మండలాధ్యక్షులు మంగారెడ్డి, మండల కార్యదర్శి ఊర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పంట నష్టం అంచనా వేయాలి : ఎమ్మెల్యే బొల్లం



మోతె, ఆగస్టు 7, ప్రభాతవార్త: అధికారులు పంట నష్టం అంచనా వేయాలని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం గ్రామాలలో వరదల కారణంగా నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. పంట పొలాల్లో రైతులను పరామర్శించి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులు అధైర్య పడవద్దని పంట నష్టపరిహారాన్ని తప్పకుండా అందిస్తామన్నారు. అధికారులకు పంట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు. ఏకకాలంలో 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా సహాయం అందిస్తారని భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వరద ముప్పుకు గురి అయ్యే ప్రాంతాల రైతాంగానికి ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక ప్యాకేజీ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేగు బంధం ఉందన్నారు. సాధ్యమైనంత త్వరగా పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి రామారావు, తాసిల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ వెంకటచారి, వ్యవసాయశాఖ అదికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మండల యూత్ అధ్యక్షులు పాషా, రామకోటి, మిక్కిలినేని సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు కోటేష్, మల్సూర్, ఎంపీటీసీలు సంద్ర మధు, మద్ది మదుసుదన్‌రెడ్డి, నగేష్, నాయకులు సీతారాములుగౌడ్, గుల్ల శ్రీను, దేవయ్య, శేఖర్, కండక్టర్ వెంకన్న, నాగేశ్వరరావు, ప్రభంజన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాప మృతిపై అధికారుల విచారణ

### తమ పాప మృతికి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పాప తల్లిదండ్రుల ఆరోపణ
### విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపిన అధికారులు



**తుంగతుర్తి 07 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సమయంలో పాప మృతిపై చెందిన సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు హుజూర్‌నగర్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ వనజలను విచారణ అధికారులుగా నియమించారు. దీంతో వీరు ఇరువురు సోమవారం తుంగతుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత మహిళ, భర్తతో పాటు బంధువులను జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాము ప్రసూతి కోసం ఉదయం 6 గంటలకు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చామని కానీ సిబ్బంది ఒంటి గంట వరకు తమను వెయిట్ చేయించి నార్మల్ ప్రసూతి వైద్యం చేస్తామని థియేటర్‌లోకి తీసుకెళ్లారని చెప్పారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లేకుండా ప్రసూతి వైద్యం ఎలా చేస్తారని తాము ప్రశ్నిస్తున్న తమ మాట వినకుండా ప్రసూతి చేయడంతో అది వికటించడంతో తమ పాప మృతి చెందిందని ఆరోపించారు. ప్రసూతి వద్దని తమ బిడ్డను సూర్యాపేటకు తీసుకపోతామని చెప్పిన వినకుండా ప్రసూతి చేసి చనిపోయిన బిడ్డను తమ చేతిలో ఉంచారని ఆరోపించారు. తమ పాప మృతికి హాస్పటల్‌లో సిబ్బంది కారణమని ఆరోపించారు. అదే గైనకాలజిస్ట్ లేడీ డాక్టర్ ప్రసూతి వైద్యం చేయించినట్లయితే తమ పాప బ్రతికేదని అన్నారు. దీంతో ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి సమయంలో డాక్టర్ పర్యవేక్షణలో న్మార్ల్ డెలివరి జరిగిందా లేదా అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుండి లిఖితపూర్వకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాప మృతిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేశామని నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, డాక్టర్ చందునాయక్, డాక్టర్ ఝాన్సీ తో పాటు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోండి

### ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ మరియు స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గృహలక్ష్మి పథకం అమలంతా ఆన్‌లైన్‌లోనేనని, గృహలక్ష్మి ఇంటిని మహిళ పేరిటే మంజూరు చేస్తారని, ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఖాళీ స్థలం ఉండాలని, లబ్ధిదారుడు లేదా ఆ కుటుంబసభ్యుల పేరిట ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, లబ్ధిదారుడు తనకు నచ్చిన పద్ధతిలో ఇంటిని నిర్మించుకోవచ్చునని తెలియజేశారు. ఈ పథకం రెండు పడకల ఆర్సీసీ ఇంటి నిర్మాణానికే వర్తిస్తుందని, లబ్ధిదారుడు అదే ప్రాంతానికి చెందిన వారై ఉండాలని, ఆధార్/ ఓటర్ ఐడీ కార్డులు ఉండాలని, బ్యాంకులో ప్రత్యేక ఖాతాను ఓపెన్ చేయాలని, ఇప్పటికే ఆర్సీసీ రూఫ్‌తో కూడిన ఇల్లు ఉన్నా, జీవో నెం.59 కింద లబ్ధి పొందిన పథకం వర్తించదని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలోని లబ్ధిదారుల్లో ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 10 శాతం, బీసీ, మైనార్టీలు కలిపి 50 శాతం ఉండాలని, మొత్తం లబ్ధిదారుల్లో ఐదు శాతం దివ్యాంగులు అయి ఉండాలని సూచించారు. ధరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారుల పేరు, భర్త పేరు, కులం, ఆధార్‌కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ (రేషన్) కార్డు, దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికేట్, ఫోన్ నెంబర్‌లను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలియజేశారు. కావున ఈ సదావకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల ఆర్ధికాభివృద్ధి

### -రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**మోత్కూరు ప్రభాతవార్త :** మోత్కూరు మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సోంమల్లు వ్యవసాయ క్షేత్రంలో 3 ఎకరాల్లో సోమవారం ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై, మొదటి మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల ఆర్ధిక అభివృద్ధి సాధ్యమని, కాబట్టి జిల్లాలోని రైతులు ఆయిల్ సాగు వైపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, అడ్డగూడూరు మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు తీపిరెడ్డి మేఘారెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి నసీమ, ఏఈఓ అశోక్ కుమార్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత, రైతులు లెంకల వేణు, పసునూరి రాంరెడ్డి, కన్నెబోయిన లింగం, బొడిగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక మ్యూజియం నిర్మాణంకు ప్రభుత్వ భూమి అప్పగింత



**నాగారం 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బుద్ధిష్ట్ మ్యూజియం ప్యానల్స్ ప్రదర్శనకు బుద్దుని గుట్ట కింద ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 658లో 30 గుంటల విస్తీర్ణం గల భూమిని పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్‌కు మండల తహసీల్దార్ బ్రహ్మయ్య సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మ్యూజియం ఉన్న భవనం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలిక భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని పురావస్తు శాఖ సంప్రదించిందని మ్యూజియం మన మండలంలో ఉన్నట్లయితే ఇక్కడి ప్రజలకు యువతకు ఉపాధి కలుగుతుందని ఉద్దేశంతో 30 గుంటల ప్రభుత్వ భూమిని పురావస్తు శాఖకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. 30 గుంటల భూమిలో మ్యూజియంకు తాత్కాలిక షెడ్ నిర్మాణం ఏర్పాటు చేసి భవిష్యత్తులో అందమైన వాతావరణంలో అద్భుతంగా మ్యూజియంకు పక్క భవన నిర్మాణంను ఏర్పాటు చేస్తామని పురావస్తు శాఖ వారు తెలిపారని సూచించారు. అనంతరం పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామునాయక్ తహసీల్దార్ బ్రహ్మయ్యతో కలిసి తాత్కాలిక నిర్మాణంకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, పంచాయతీరాజ్ డిఈ కొండయ్య, ఆర్ఐ లక్ష్మినారాయణ, పంచాయతీరాజ్ ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేలా కృషి చేయాలి : డిఈవో భిక్షపతి



**త్రిపురారం, 7ఆగష్టు, ప్రభాతవార్త :** పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక దేవాలయాలుగా భావించి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరిచేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల ప్రణాళికతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో మూడో విడత ద్విభాష పద్దతిలో పాఠ్యపుస్తకాలు రూపొందించారని, విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్లంను ఒక భాషగా బోధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు హ్యాండ్‌బుక్, ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అనుసంధానం చేస్తూ నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యకమ్రంలో గుణాత్మక, నాణ్యమైన సామర్థ్యాలను పెంపొందించుకునేలా వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. డిఈవో వెంట ఎంఈవో బాలాజి నాయక్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వెంకన్ననాయక్; స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ మలయ్య, మధుకమార్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.